# 2026

## ఆంగ్ల నూతన సంవత్సర

మరియు

# సంక్రాంతి

# శుభాకాంక్షలు



హాస్యానందం

# 36వ
# విజయవాడ బుక్ ఫెస్టివల్‌లో

# 137వ స్టాల్

# హాస్యానందం

## మన కార్టూనిస్టుల కార్టూన్ల పుస్తకాలు
## ఇంకా...
## ముళ్ళపూడి వెంకటరమణగారి పుస్తకాలు,
## మన హాస్య రచయితల పుస్తకాలు
## ఇక్కడ మాత్రమే దొరుకుతాయి (కొనాలి)!

**జనవరి, 2 నుండి 12 వరకు**

**ఇందిరాగాంధీ మున్సిపాల్ స్టేడియం, ఎమ్.జి.రోడ్, విజయవాడ**

# హాస్యానందం

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

23వ నవ్వుల వసంతం

సంపూర్ణ హాస్య మాసపత్రిక జనవరి-2026 ₹25



అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

బాపురమణ పురస్కారం-2025 ప్రదానోత్సవం

ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) ఆవిర్భావం

గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు

నవ్వుతూ తగ్గుదాం!... కార్టూన్ పోటీ ఫలితాలు

ఆకాంక్ష ఛారిటబుల్ ట్రస్ట్ బహుమతులు

# బాపురమణ పురస్కార ప్రదానోత్సవం-2025

డిశంబర్,15, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శిటీ, నాంపల్లి, హైదరాబాద్

బాపు రమణ అకాడమీ
ఆత్రేయపురం-హైదరాబాద్
11వ పురస్కారోత్సవం



బాపు పురస్కారం 2025- ప్రముఖ కార్టూనిస్టు శ్రీ సుభాని గారికి



జీవిత సాఫల్య పురస్కారం
ప్రముఖ నటులు, నిర్మాత, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి మురళీమోహన్ గారికి



రమణ పురస్కారం-2025
ప్రముఖ కవి శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు గారికి



వివరాలు 10వ పేజీలో...

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

**జనవరి-2026**

23వ సంవత్సరం
259 వ సంచిక

ముఖచిత్రం: మాళవిక మనోజ్

*Publisher& Editor-*
*Ramu. P*

| సంవత్సర చందా- రూ.300/- | 2 సంవత్సరాల చందా- రూ.600/- |
|---|---|

(పోస్టల్ చార్జీలు ఉచితం)

**జీవిత చందా- రూ.5000/-లు**

Gpay *or* Ppay # **9849630637**



Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**
web: **www. hasyanandam.com**



*Full Pillar* : Bnim

*Cartoon Feature Editor*: Bachi

*Creative Team*

Dr. K.Ramakrishna, Jaydev, Sarasi,
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar, Krishna
GopalKrishna, Gandhi, Nagisetty,
Venkat, Bomman, Dayakar, Sangram,

*D.T.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga, **Risingsun News Agency**
Shop# 5-4-25/b-8, Farman wadi, Abids,
Agarwala Sweets lane, Hyderabad -500001.
Mobile# 9666680857, 6301072906.

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Akshagna Vidya Venkat
Dr.V.V.Rama Kumar

*Prize Sponsers*
K.V.V.Satyanarayana
Akshagna Publications
*Cartonist* JSR
K.Sundaresayya & Satyavathi
Md.Raj Mohammed
Nimmi Madhubala
Dr.Rama Kumar
Jaydass
Padmadas
P. Srikanth Sarma





*Smile In Every Page... Satisfaction in Every Smile*

# ఎక్కడెక్కడ ఏమున్నాయి?...

## ఈ నెల ప్రత్యేకతలు


| | |
|---|---|
| బాపురమణ పురస్కారం-2025 ప్రదానోత్సవం | -10 |
| ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) ఆవిర్భావం | -11 |
| గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు | -12 |
| నవ్వుతూ తగ్గుదాం!...కార్టూన్ పోటీ ఫలితాలు | -22 |
| ఆకాంక్ష ఛారిటబుల్ ట్రస్ట్ బహుమతులు | -39 |

**కథలు**

| | | |
|---|---|---|
| పండగనాడు... | -గంగాధర్ వడ్లమన్నాటి | -24 |
| చిన్న పొరబాటు జరిగింది | -పొత్తూరి విజయలక్ష్మి | -28 |
| టిట్ ఫర్ టాట్ | -సి. హెచ్.ప్రతాప్ | -34 |
| సేవలానంతం | -రామకూరు లక్ష్మీమణి | -38 |
| మూడో గది | -దంతులూరి వర్మ | -46 |

**శీర్షికలు**

| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -19 |
| హాస్యానందంతో నేను | -డా॥ రావెళ్ళ | -31 |
| స్మైల్‌స్టార్స్ | -ప్రేమ్ | -32 |
| ఇండియన్ ఇంక్ | -రాకేష్ | -36 |
| వెనక్కి వెళ్ళే కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -44 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**సీరియల్స్**


| | | |
|---|---|---|
| కొంగుచాటు కృష్ణుడు | -యండమూరి వీరేంద్రనాథ్, యర్రంశెట్టి శాయి | -14 |
| సినిమా తీద్దామా? | -గొలుసు సీరియల్ | -40 |

**కార్టూన్ శీర్షికలు**

| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -17 |
| పంచ్ ఫ్రేమ్ | -కృష్ణ | -18 |
| హే భగవాన్ | -భగవాన్ | -20 |
| రిటైర్డ్‌లైఫ్ | -బొమ్మన్ | -43 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -44 |











**ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు**

- జయదేవ్
- సరసి
- గాంధి
- కృష్ణ
- శేఖర్
- చక్రవర్తి
- సునీల్
- నాగిశెట్టి
- శేషి
- బీవీఎస్
- అర్జున్
- జాకీర్
- నాథ్
- భాను
- అరుణ్
- ప్రసిద్ధ
- మన్నవ సిస్టర్స్
- దొరశ్రీ
- శ్రీనివాస్
- శర్మ
- బాచి
- రామ్‌శేషు
- భగవాన్
- పద్మ
- మోహన్‌కుమార్
- టి.ఆర్.బాబు
- సుధాకర్
- శంబంగి
- ప్రసాద్ కాజ
- బొమ్మన్
- అత్తలూరి
- తోపల్లి ఆనంద్
- ప్రేమ్
- షేక్ సుభాని
- శిరి
- సాయికృష్ణ
- పుష్ప
- ఓంకార్
- నాగ్రాజ్
- మహేష్
- శ్రీధర్
- దొరశ్రీ
- పి.పి.నాయుడు
- రాగతిరమ
- టి.భాస్కర్

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది అభిమతం కాదు. ఇందులో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

# హాయ్...సానందంగా...


**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు... సన్నిహితులకు ఆంగ్ల నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు!**

**అ**ందం... ఆనందం... ఈ రెండూ ఒక 'పరిధిలో' ఉంటేనే బావుంటాయి. వీటిని మరీ ఎక్కువగా పొందాలని 'పరిధి దాటి' ప్రయత్నిస్తే ఫలితం కనిపించినా... వాటి ప్రభావం వేరే విధంగా ఉంటుంది. అందుకే పెద్దలు అంటుంటారు... 'సీత గీత దాటితే...' అని! ప్రకృతి మనకు ఎన్నో అందాలు స్వతఃసిద్ధంగా ఇచ్చింది. వాటిని విస్మరించి ప్రకృతికి విరుద్ధంగా మనం అందం కోసం, ఆనందం కోసం చేసే పనులు అంతగా శోభించవు. చాలా మంది ఒక పొరపాటో, తప్పో చేసి అంటుంటారు...'తప్పనిసరిగా నేనీ (తప్పు)పని చేయాల్సి వచ్చిందని' కచ్చితంగా ఎక్కువ శాతం వారు చేసిన ఆ తప్పుని సమర్థించుకునేందుకే ఈ మాటలు అంటుంటారనేది నా నమ్మకం!

ఉదాహరణకి 'పంకజం'... అంటే బురదలో పెరిగే తామరపువ్వు! ఎంత బురదలో పెరిగినా గానీ ఏమాత్రం బురద అంటుకోకుండా... దేవుని పాదాల సన్నిధికి చేరుతుంది. ఇది ప్రకృతి నేర్పే పాఠమే కదా? కొత్త సంవత్సరంలో మనం ఏవేవో 'నిర్ణయాలు' తీసుకుంటాం... కొన్నాళ్ళకి అలా అనుకున్న సంగతే మరిచి పోతాం! ఎందుకు ఇలా? మన మాటనే మనం కచ్చితంగా ఎందుకు పాటించలేకపోతున్నాం అనేది ఒక్కసారి ఆలోచిస్తే... అనుకున్న దాంట్లో సగంలో సగం అయినా సఫలీకృతమవుతాం అన్నది మాత్రం నిజం!

ఈ మధ్య కొత్త పోకడ చూస్తున్నాం... ఎవరైనా ఒక మాట మాట్లాడితే దాన్ని పెద్ద రాద్ధాంతం చేస్తూ జనాల్లో ప్రాచుర్యం పొందేందుకు చేస్తున్న పనులు చాలా ఏహ్యంగా ఉంటున్నాయి. ఇలాంటి సంఘటల నుంచి కూడా మనం ఏం చేయాలో? ఎం చేయకూడదో నేర్చుకోవచ్చు! వీటన్నింటికి సమాధానమే 'పరిధి!' ఎవరో ఏదో చేశారని మనం వేలం వెర్రిగా చేయకుండా... మనకు ఎంతవరకు అది సమర్థనీయం అని ఆలోచిస్తే అందం, ఆనందం మన సొంతం!

అందరూ ఆనందంగా... ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...



హాస్యానందం ఆత్మీయులు, శ్రేయాభిలాషి

**డా॥కె.వి. రమణాచారిగారి స్ఫూర్తితో...**

# రీ సౌండ్!




✦ శ్రీలేఖ.పి.ఎస్.,సికింద్రాబాద్

'కార్టూన్ల బాపు'... వ్యాసంకు హ్యాట్సాఫ్! బ్నింగారికి. హాస్య సార్వభౌముడు బాపు అనటం అతిశయోక్తి కాదు. 'నరకానికి దారి' కార్టూన్ (శ్రీ) సూపర్. పాపాలు చెయ్యడం వద్దు – దేవుడి క్షమాపణ కోరడం వద్దు. 'హే భగవాన్' (భగవాన్) కార్టూన్‌కు గట్టిగా నవ్వాము. అప్పులేని వాడు (తీసుకోని-ఇవ్వని వాడు) నిత్యానందుడు-అదృష్టవంతుడు. 'స్మైల్‌స్టార్స్'లో సాయికృష్ణ' గారి పరిచయం (సెల్ఫీ) వినూత్నంగా ఉంది. కార్టూన్లు కూడా కొత్త తరహాలో నవ్వించాయి. 'ఇండియన్ ఇంక్'లో నంజుండ స్వామి విషయాలు "ఔరా" అనిపించింది. పర్యావరణం పై వారి కార్టూన్లు టాప్-క్లాస్... వాక్చిత్రం సర్'ప్రైజ్' చిత్ర విచిత్రంగా సాగింది 'పదాల ఆట-వేట'తో. 'రోగం నాకు ... వైద్యం నీకు' (పద్మ) కథ ఉత్కంఠంగా సాగింది. ఆఖరికి పెద్దగా నవ్వాము. నవ్వులాట- 'ప్రేమ వయ పెళ్లి వరకు' (గాంధీ మనోహర్) ... 'హాస్యం మరియు జీవిత సత్యం' రెండూనూ. జీవితంలో స్థిరపడేవరకు-సంపాదన వచ్చే వరకు పెళ్లి చేసుకోకూడదు. లేకుంటే చాలా బాధలు- తిప్పలు – చిక్కులు తప్పవు ... ప్రత్యేకంగా ఆడవారికి. స్థిరాస్తులు ఉన్నవారికి అయితే పర్వలేదు.

✦ **పి.వి. పద్మావతి మధు నివ్రితి, హైదరాబాద్**

ఆంగ్ల నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు హాస్యానందం బృందానికి – కుటుంబానికి (పాఠకులను కలిపి). సదా-చిరకాలం హాస్య వెలుగు పంచుతూ-విరాజిల్లుతూ... నవ్వుల-సంతోష హాస్య జల్లు కురిపిస్తూ ... వర్ధిల్లాలని మా అభిమానం-ఆకాంక్ష. తద్వారా మంచి ఆయురారోగ్యములు-సుఖ శాంతులు-అష్టైశ్వర్యాలు- కల గాలని కోరుకుంటున్నాము (సర్వప్రపంచ మానవ కోటికి).

'హాయ్ సానందంగా' లో చక్కగా చెప్పారు-వర్ణించారు (రాము గారు) రాము గారి ప్రతి సంపదాకీయ పేజీని కలిపి పుస్తకంలా అచ్చు వేస్తే... ఒక విలువైన ఎంబీఏ పుస్తకం అవుతుంది. సమాజాన్ని ఉద్ధరిస్తుంది మంచి సంతోష-నిర్వాహణ-ప్రగతి అనే పట్టాలపై నడిపిస్తుంది (ప్రపంచాన్ని). ఎలా మాట్లాడాలి, ఎలా మెలగాలి, ప్రవర్తించాలి, జోక్యం ఉండకూడదు, ఎక్కడివి అక్కడే మరచిపోవాలి,నెత్తికెక్కకూడదు... ఇలాంటి చిట్కాలు తెలుసుకుంటే... అప్పుడు ప్రతి ఇల్లు, కార్యాలయం(తద్వారా ప్రపంచం) స్వర్గసీమలా మారిపోతుంది.

## NCCF
(North Coastal Andhra Cartoonists Forum )

NORTH COASTAL ANDHRA CARTOONISTS FORUM VISAKHAPATNAM

వారి సౌజన్యంతో...

**హాస్యానందం నిర్వహిస్తున్న కార్టూన్ల పోటీ 2026**

**పరాభవనామ సంవత్సర ఉగాది సందర్భంగా జాతీయస్థాయి కార్టూన్ పోటీలు NCCF వారు నిర్వహిస్తున్నారు.**

**ఒక్కోదానికి రూ. 1000/- చొప్పున 10 కార్టూన్లకు నగదు బహుమతి.**

**నిబంధనలు:**

✦ దేశవిదేశాల్లోనున్న తెలుగుకార్టూనిస్టులందరూ పాల్గొన వచ్చును.

✦ ప్రతీ కార్టూనిస్టు మూడు కార్టూన్ల వరకు పంపవచ్చును. అయితే అన్నీ ఒకేసారి పంపాలి.విడివిడిగా పంపకూడదు.

✦ A4 సైజులో 300 dpi లో jpg / jpeg ఫైల్ ఫార్మాట్‌లో కలర్‌లోగానీ/ బ్లాక్ అండ్ వైట్‌లో గానీ వేసి పంపాలి.

✦ మీకు నచ్చిన సబ్జెక్టుపై వినూత్నంగా వేసిన నవ్వించే కార్టూన్లను పంపండి. కేప్షన్‌లెస్ కార్టూన్లకు ప్రాధాన్యత ఉంటుంది.

✦ గూగుల్ లేదా ఇంటర్నెట్‌లో వెతికి తెచ్చి పెట్టిన బొమ్మలతో వేసిన వాటికి ప్రాధాన్యత ఉండదు. AI ఉపయోగించకుండా వేసిన వాటికి, అలాగే క్యాప్షన్ స్వంత దస్తూరితో వ్రాసిన వాటికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయం దృష్టిలో ఉంచుకుని మీ కార్టూన్లు వేసి పంపవలసినదిగా కోరుచున్నాము.

✦ మీ కార్టూన్లను **05-02-2026** తేదీ లోగా ఈ క్రింది ఈ మెయిల్ కు పంపవలెను.

nccfvisakhapatnam@gmail.com

✦ బహుమతి పొందిన 10 కార్టూన్లు మార్చి2026 హాస్యానందం సంచికలో ప్రచురించబడతాయి.

**ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.**

| టి.ఆర్.బాబు | శర్మ | లాల్ |
|---|---|---|
| 9440561425 | 9490244344 | 9247783307 |

# ఉగాది పోటీలు

## మినీ హాస్య కథల పోటీ
10 కథలు

ఒక్కోదానికి
**1000 రూపాయలు**
చొప్పున
బహుమతి

## కొంటె కార్టూన్ల పోటీ
10 కార్టూన్లు

**పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది కొసమెరుపు మినీ హాస్య కథల పోటీ**



'జ్యోతిష విశారద' **శ్రీ పాలపర్తి శ్రీకాంత్ శర్మ** వారి తల్లిదండ్రుల స్మారకార్థం ఈ మినీ హాస్య కథల పోటీ నిర్వహిస్తున్నారు.

ఓపెన్ సీక్రెట్...

కథలు ఎంత చిన్నవైతే అంత ప్రాముఖ్యం.
(అచ్చులో పేజీ దాటకూడదు)
కొసమెరుపు అదిరిపోవాలి!
ఇవే నిబంధనలు... ఇవి కచ్చితంగా పాటించారంటే...
బహుమతి మీకే!

**పరాభవ నామ ఉగాది సందర్భంగా నిర్వహిస్తున్న కార్టూన్ల పోటీ**

అంశం:

**సిగ్గులేకపోతే...?!**
(మీరు అనుకున్నది కాదు)

ఈ మధ్య కాలంలో
మేధావులు అనుకునే వాళ్ళే
మాట్లాడే మాటలే ఈ పోటీకి స్ఫూర్తి!

నవ్విస్తూనే, ఆలోచింపజేసే కార్టూన్లకు మొదటి ప్రాముఖ్యం! అసభ్యత లేకుండా ఇంటిల్లిపాదీ ఆనందించే విధంగా కార్టూన్లు వేసి పంపండి!

కథలు,కార్టూన్లు... ఈ మెయిల్‌కి పంపవలెను-hasyanandampoteelu@gmail.com

కథలు, కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ **ఫిబ్రవరి-1, 2026**

**బహుమతి ప్రదానోత్సవ వివరాలు హాస్యానందం మార్చి సంచికలో ప్రచురించబడతాయి.**

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

**4500**
**రూపాయల**
**బహుమతులు**

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
**ప్రతి నెలా** హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
కొన్ని మంచి కార్టూన్లకు **ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**



'కార్టూన్ మిత్ర'
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.










**శ్రీమతి నమ్మి మధుబాల**
**(బాపు రమణల లోగిలి-ఫేస్బుక్ గ్రూప్)**
కార్టూన్ కళ పై ఆరాధనతో... ఈ మూడు ప్రోత్సాహక బహుమతిగా **1000 రూపాయలు ఇస్తున్నారు.**


మొదటి బహుమతి- **రూ.500/-లు**
రెండవ బహుమతి- **రూ.300/-లు**
మూడవ బహుమతి- **రూ.200/-లు**




**అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు**
**ఒకో కార్టూన్‌కి రూ.500/-లు**
**చొప్పున ఈ రెండు కార్టూన్లకు**
**1000 రూపాయలు**
బహుమతి ఇస్తున్నారు.


AKSHAGNA PUBLICATIONS







**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.





కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




**ప్రతి నెలా బహుమతులే!**

ప్రతి నెలా హాస్యానందంకు
వచ్చే కార్టూన్లలోంచి
**8 మంచి కార్టూన్లకు బహుమతులు**
ఇస్తున్నారు కార్టూన్ ఇష్టులు!

# బాపురమణ పురస్కారం-2025 ప్రదానోత్సవం

**డి**శంబర్,15, 2024న బాపుగారి పుట్టిన్రోజు సందర్భంగా, హైదరాబాద్ నాంపల్లి, తెలుగు యూనివర్శిటీలో బాపురమణ పురస్కారం- 2025 సభ ఘనంగా జరిగింది.

బాపురమణఅకాడమీ, ఆత్రేయపురం, హైదరాబాద్ నిర్వహించిన ఈ సభలో- పూర్వ తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు-డా॥ కె.వి.రమణ, తెలంగాణ మహిళా కమీషన్ చైర్ పర్సన్- నేరేళ్ళ శారద, సీనియర్ జర్నలిస్ట్- శ్రీ నడింపల్లి సీతారామరాజు, సినీనటులు- శ్రీ బెనర్జీ, సినీ నిర్మాత శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు, శ్రీ సుధాకర్, శ్రీ శరత్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.



బాపు రమణగార్ల పేరిట నెలకొల్పిన పురస్కారాల్లో... చిత్రకారులు **శ్రీ సుభాని గారికి బాపు పురస్కారాన్ని,** సినీరచయిత- **శ్రీజొన్నవిత్తుల రామలింగేశ్వరరావు గారికి రమణ పురస్కారాన్ని** అందజేశారు.

గత ఏడాది ప్రవేశ పెట్టిన **'జీవిత సాఫల్య పురస్కారాన్ని'** సినీనటులు, నిర్మాత, మాజీ పార్లమెంటు సభ్యులు **శ్రీ మాగంటి మురళీమోహన్ గారు** అందుకున్నారు.



సభకు ముందు పురస్కార గ్రహీతల గురించి ప్రదర్శించిన వీడియో అందరినీ ఆకట్టుకుంది.

ఈ సభలో ప్రముఖ కార్టూనిస్టు శ్రీ సుభానిగారి **'40 టు ద పాయింట్'** కార్టూన్ పుస్తకం,కారట్టానిస్ట రామకృష్ణ ఫౌండేషన్ సమర్పించిన **'బొమ్మన్ కార్టూన్లు'** కార్టూన్ల పుస్తకం ఆవిష్కరించారు.

'కళారత్న' శ్రీ బ్నింగారి పర్యవేక్షణలో,'కళామిత్ర' శ్రీ వి.సుబ్బరాజుగారి ఆధ్వర్యవంలో, ఈ సభ ఆసాంతం ఆహ్లాదంగా నిర్వహించబడింది.



# ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం ఆవిర్భావం

**అ**ప్పుడెప్పుడో శ్రీ శంకుగారు క్రోక్విల్ అకాడమీ అని తెలుగు కార్టూనిస్టులందరినీ ఒక చోట చేర్చి తెలుగు కార్టూనింగ్‌కి ఒక ఆసరా ఇచ్చారు.

తర్వాత తెలంగాణ కార్టూనిస్టుల అసోసియేషన్ ఏర్పాటు చేశారు. చాలా కార్యక్రమాలు చేపట్టి కార్టూనిస్టులకు చేయూత ఇచ్చారు.

ఇప్పుడు **ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం)** ఆవిర్భావం డిసెంబర్ 14న విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగింది.

రాష్ట్రంలోని కార్టూనిస్టులను ఒక తాటిపైకి తీసుకొచ్చి, కార్టూనింగ్‌కి పూర్వ వైభవం తీసుకు రావాలనే ముఖ్య ఉద్దేశంతో ఏర్పడిన ఈ 'ఆకాసం' లో సుమారు 125మంది కార్టూనిస్టులు సభ్యులుగా నమోదు చేసుకున్నారు.

ఈ ఆవిర్భావ సభ కార్టూనిస్టుల పలకరింపులతో సందడి సందడిగా కనిపించింది. మే,20 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం నాడు కలుసుకునే మన కార్టూనిస్టులు ఈ రోజుమళ్ళీ అంతే ఉత్సాహంగా ఇక్కడ కలుసుకున్నారు.

'ఆకాసం' ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు సంఘం ఉద్దేశాన్ని తెలియజేస్తూ... అతిధులను వేదికపైకి ఆహ్వానించారు.

అతిధులు జ్యోతి ప్రజ్వలన చేశారు.

'ఆకాసం' అధ్యక్షులు శ్రీఅన్నం శ్రీధర్ (బాచి) సభకు అధ్యక్షత వహించి సంఘ ఏర్పాటుకు సంబంధించిన సాధకబాధకాలను వివరించారు. సంఘంలో సభ్యులుగా చేరిన వారికి అభినందనలు తెలియజేస్తూ... స్వాగతం పలికి అధ్యక్షోపన్యాసం చేశారు.

ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ శ్రీరఘురామకృష్ణరాజుగారు లోగోను ఆవిష్కరించారు. జస్టిస్ ఏ.వి.శేషసాయిగారు, డాక్టర్ జయదేవ్‌బాబుగారు రూపొందించిన టైటిల్‌ను అసోసియేషన్‌కు అంకితం చేశారు.

'ఆకాసం' గౌరవాధ్యక్షులు మీడియా విశ్లేషకులు డాక్టర్ దుగ్గరాజు శ్రీనివాసరావుగారు కార్టూన్ చరిత్రను గురించి ప్రసంగించారు.







'ఆకాసం'కి సహకరించిన మయూరి టెక్ పార్క్, ఎం.డి. ఇంజమూరి శ్రీనివాసరావు గారు సభలో పాల్గొన్నారు.

లోగో రూపశిల్పి పొలిటికల్ కార్టూనిస్టు శ్రీరాజశేఖర్ గారిని ముఖ్యఅతిథి సత్కరించారు.

ప్రముఖ క్యారికేచరిస్ట్ శ్రీమురళీధర్, ప్రముఖ కార్టూనిస్టు శ్రీ ఏవీఎమ్, హాస్యానందం సంపాదకులు పి.రాము, మల్లెతీగ సంపాదకులు శ్రీ కలిమిశ్రీ గార్లు సలహాదారులుగా నియమించబడ్డారు.

'ఆకాసం'ఆవిర్భావ కార్యక్రమంలో కార్టూన్ల ప్రదర్శన జరిగింది. సభ్యులకు ఐ.డి కార్డులు, మెమెంటోలను అందజేశారు.

సంఘ సభ్యులు శ్రీయుతులు ఏవీఎం, బొమ్మన్, పద్మ, కృష్ణశ్రీ , హరికృష్ణ, కళాసాగర్ లు ప్రసంగించారు.

హాస్యానందం సంపాదకులు పి.రాము గారు కార్టూనిస్టులకు సూచనలు, సలహాలు అందించారు.

ప్రముఖ కారికేచరిస్ట్ శ్రీఏ.మురళీధర్‌గారు, ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలతో వందన సమర్పణ చేశారు.

అందరూ సభానంతరం 'ఆకాసం' ఏర్పాటు చేసిన విందు ఆరగించారు.

**–హాస్యానందం ప్రతినిధి**

# గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు

## 2026



**మొదటి బహుమతి**

**రూ. 3,500/-లు**

**గెలుపొందిన కార్టూన్.**

**కార్టూనిస్ట్-బీవీఎస్**





**రెండవ బహుమతి**

**రూ. 2,500/-లు**

**గెలుపొందిన కార్టూన్.**

**కార్టూనిస్ట్-నాగిశెట్టి**





**మూడవ బహుమతి**

**రూ. 1,500/-లు**


**గెలుపొందిన కార్టూన్.**


**కార్టూనిస్ట్-శేషిరెడ్డి**





# ప్రత్యేక జ్యూరీ బహుమతులు పొందిన 5 కార్టూన్లు


## ఒకో కార్టూన్‌కి రూ.500/–లు నగదు బహుమతి






**యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మీ స్మారక పురస్కారం-2026**

**ప్రముఖ కార్టూనిస్ట్**
**శ్రీ కాజ ప్రసాద్ గారికి**
**అభినందన పూర్వక సత్కారం**



**గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు,**
**యనమండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రి, వెంకటలక్ష్మీ స్మారక పురస్కారం-2026 బహుమతి ప్రదాన సభ**

**జనవరి, 26 వతేదీ, సోమవారం, విజయవాడ బందరురోడ్డులో రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న ‘బాలోత్సవ భవన్‌లో’ సాయంకాలం 6గంటలకు.**



కథ-కథనం


యండమూరి వీరేంద్రనాథ్

యర్రంశెట్టి శాయి





# కొంగుచాటు కృష్ణుడు



**గతంలో...** మనుషుల్ని సృష్టించడం చాలా సులభమని, భర్తతో సవాలు చేసి సరస్వతి ముగ్గురు మగపిల్లల్ని, ఇద్దరు ఆడపిల్లల్ని సృష్టించింది. సరస్వతి సృష్టించిన మొదటి మనిషి పేరు మల్లెమాల బోసు. స్కూల్లో సైన్స్ టీచరు. సరస్వతి సృష్టించిన రెండోవాడు గూటాలపల్లి ఆనందరావు, అమ్మాయిల కోసం ఎన్ని వేషాలైనా వేయటానికి వెనుదీయక పోవటం అతడి చెడుగుణం. మూడోవాడు సాత్వికరావు, పరమ సాత్వికుడు! సరస్వతి సృష్టించిన రెండో అమ్మాయి రాధ. సాత్వికరావు ఆత్మహత్య ప్రయత్నంలో బతికిపోయి...లలిత దగ్గరకు చేరతాడు. బోసు కూడా ఆత్మహత్య విఫలయత్నంలో రాధకి ఎదురౌతాడు... **ఆ తర్వాత...**

**"ఏడ్చినట్లుంది... ఆ అగ్గిపెట్టెలో ఇటుపక్క నువ్వూ, అటుపక్క ఆ బషీర్ అనేవాడూ మాట్లాడుకోవటం, కిలోమీటర్ దూరంలో ఉన్న మా అందరికీ వినిపించింది."**

**"అదా! అది జోకు.. ఊరికే సరదాగా మాట్లాడుకున్నాం. అంతే గానీ బోసూ లేదు... యవ్వనం మందూ లేదు... వెళ్ళండెళ్ళండి!" అంటూ తోలేసాడు.**

**అందరూ వెళ్లి పోయాక షాపు మూసేసి ట్రిపుల్ జీరోకి మళ్ళీ ఫోన్ చేసి... "నువ్వూ, ఆ బషీర్‌గాడూ కలిసి హెడ్ పోస్టాఫీసు దగ్గరకు రండి. అక్కడి నుంచి పాకిస్తాన్ మాట్లాడదాం!" అన్నాడు.**

**అరగంట తరువాత ముగ్గురూ పోస్టాఫీసు దగ్గర కలుసుకుని పాకిస్తాన్‌కి ట్రంక్ కాల్ బుక్ చేశారు.**

**ఆరు గంటల తరువాత పాకిస్తాన్ ఏజెంట్ వారితో మాట్లాడాడు.**

**"బాస్! విషవాయువు వద్దన్నారుగా... ఇప్పుడు చంద్రబోసు మళ్ళీ మరో అద్భుతమయిన ఫార్ములా కనుక్కున్నాడు!"**

"ఏవిఁటా ఫార్ములా?"

వాలీద్ అహమ్మద్ వివరంగా దాని గురించి చెప్పాడు.

"సరే. ఆ సైంటిస్ట్‌ని కిడ్నాప్ చేసి మా బోర్డర్‌కి తీసుకు రండి. అక్కడి నుంచి మేము తీసుకెళతాం."

"మరి మా పాతిక లక్షలు?" అడిగాడు వెంకటేశ్వర్లు.

"ఏమిటి? పాతిక లక్షలా? మీకేమైనా పిచ్చెక్కిందా?... ఆ పాతిక లక్షలు ఎవరయినా మాకిస్తే, మా దేశం మొత్తాన్నే అప్పజెప్పేస్తాం తెలుసా?"

"మరి ఎంతిస్తారు?"

"నూట ఎనభై రూపాయలు కిడ్నాపింగ్ చార్జీలు... మనిషికి యాభై చొప్పున సీక్రెట్ ఏజెంట్ చార్జీలు."

"ఇదన్యాయం. ఇంత కష్టానికి మరీ యాభయ్యా...?"

"ఇష్టమయితే చేయండి. లేకపోతే మానేయండి... నీ పక్క కొట్టు సులేమాన్ పాతిక్కే రెడీగా ఉన్నాడు."

"అబ్బెబ్బే! చేయక పోవటం ఏమీ లేదు లెండి. చేస్తాం. కాకపోతే బోర్డర్ వరకూ రైలు చార్జీలయినా ఇప్పిస్తే..."

"ఏమిటి? రైలు చార్జీలా? రైలు చార్జీలంటే మాటను కున్నావేమిటయ్యా? అంత ఫైనాన్స్ మా వల్ల కాదు. టికెట్ లేకుండా ప్రయాణం చేయండి. దేశానికి ఆర్థిక సంక్షోభం వచ్చాక మన సీక్రెట్ ఏజెంట్స్ రైల్లో సీటు కింద సీక్రెట్గా పడుకొని ప్రయాణం చేస్తున్నారు."

"సరే సార్! ఈ విషయం ఎక్కడా బయటపడనివ్వకండి." అని సీక్రెట్ గా మాట్లాడి ఫోన్ పెట్టేశాడు వాలీద్ అహమ్మద్.

ముగ్గురూ బయటికొస్తుంటే టెలీఫోన్ ఆపరేటర్ వచ్చి వాళ్ళని కలిసాడు.

కడుపుబ్బా నవ్వుతూ "మా వర్క్‌లోడ్ తో నిజంగా బోర్ కొట్టి చచ్చిపోతున్నామండీ. మీరు ఆ పాకిస్తానీ వాళ్ళని భలే ఫూల్స్ చేశారు. మేమందరం భలే ఎంజాయ్ చేశాము.

మీరు ఎప్పుడయినా సరే ఇక్కడకు వచ్చి ఫోన్ చేసుకోవచ్చు. చార్జీ లేకుండా కనెక్షన్ ఇస్తాము. భలే...” అని నవ్వుతూ లోపలికి వెళ్ళి పోయాడు.

వెంకటేశ్వర్లు మిగతా ఇద్దరి వైపూ తిరిగి– “మన సీక్రెట్స్ ఎలా లీకయిపోతూ ఉన్నాయో తెలీటం లేదు. బహుశ ఆ అమెరికా సి.ఐ.ఏ. వాళ్ళు మన మీద కక్షతో మన రహస్యాలు బయట పెడుతున్నట్టున్నారు!” అన్నాడు ఆకాశం వైపు చూస్తూ.

✦✦✦

ఇంటి ముందు ఆటో ఆగిన చప్పుడయి పరుగుతో బయటకొచ్చి చూశాడు ఆనందరావు.

రాధ ఒక్కర్తే దిగింది.

“మీ డాడీ ఏరి?” అడిగాడు ఆశ్చర్యంతో.

“ఫ్రెండ్ ఇంటికెళ్ళారు. అక్కడ కాసేపు గడిపి ఇక్కడకొస్తానని అడ్రెస్ తీసుకున్నారు. ఇంకో గంటలో వచ్చేస్తార్లే...” అంటూ మాట్లాడటం ఆపి అతని ఆకారాన్ని పరీక్షగా చూసి నవ్వుతూ...

“ఈ డ్రస్‌లో యూ ఆర్ వెరీ స్మార్ట్!” అంది.


“థ్యాంక్ యూ! కానీ ఈ మాట నువ్వంటే ఏం లాభం?...మీ డాడీ అనాలి కదా!”

ఇద్దరూ లోపలికొచ్చారు. ఆ ఇంటినీ, హాల్లో ఫర్నీచర్‌నీ చూస్తూ తెల్లబోయింది.

“ఇంత మంచి ఫర్నీచరూ, ఇంత నీట్‌గా సర్దిన ఇల్లూ.... చాలా మంచి టేస్టే ఉన్నట్లుంది నీకు.”

“ఏమి టేస్టో ఏమో...ఈ ఫర్నీచరూ, ఆ టీవీ, గోడలకున్న పెయింటింగ్సూ నావి కాదు. పై ఇంటి రామస్వామివి. ఆయన టూరు వెళ్ళినప్పుడల్లా తాళంచెవి నాకిచ్చి పోతుంటాడు....ఉదయం నుంచీ ఒళ్ళు హూనం






చేసుకొని ఆ సామానంతా ఇక్కడ ఏర్పాటు చేశాను.”

“ఏం పర్లేదు. గంట కోసమేగా. మా డాడీ వెళ్ళి పోగానే ఇచ్చేద్దువు గాని. అది సరేగానీ ఇల్లంతా ఇంత చీకటిగా ఉన్నదేమిటి?”

“ఓల్టేజ్ డ్రాప్ అయింది... కాసేపట్లో వచ్చేస్తుందేమోలే. అదీగాక మీ నాన్నను ఇలాంటి మసక చీకట్లో కలుసుకోవటమే మంచిదనుకుంటా. ఆయనతో మాట్లాడాలంటే భయంగా ఉంది.”

అతని దగ్గరకు నడిచి అతని నెక్-టై మీద ముద్దు పెట్టుకుని... “ఇవాళ ఎంత అందంగా ఉన్నావో తెలుసా?” అంది.

“హూఁ! టై చేసుకున్న అదృష్టం ఆరు అంగుళాల పైన చేసుకోలేదు...” దిగులుగా అన్నాడు.

“ఆరు వారాలు ఆగు... ఆరు అంగుళాలు ఏమిటి... ఆరడుగుల బాడీ మొత్తం పెట్టుకుంటాను.” అంది చిలిపిగా.

“మై గాడ్... ఎంతో అనుభవం ఉన్నట్టు మాట్లాడుతున్నావే?”

“ఛీ! మీ మగాళ్ళతో వచ్చిన చిక్కు ఇదే. అమ్మాయి కొంచెం కవ్విస్తున్నట్టు మాట్లాడితే ‘ఉఫ్... ఏవిఁటీ? గత అనుభవాలు ఏమైనా ఉన్నాయా?’ అని అడుగుతారు.”

“నా సంగతి పక్కన పెట్టు! ఈ రోజు నువ్వు మాత్రం తక్కువ అందంగా ఉన్నావా? ఇంత అందమయిన అమ్మాయిని నేను ఎక్కడా చూడలేదు.”

“మరి? ఇంతకంటే ఎక్కువ అందంగా ఉన్న వాళ్ళను చూశావా?”

“అదిగో అప్పుడే అనుమానం! ఛీ... మీ ఆడాళ్ళతో వచ్చిన చిక్కే ఇది!... ఊరికూరికే ఉలిక్కిపడుతుంటారు.”

“ఊరికే ఉలిక్కిపడరు... చెప్పుకోలేని చోట తేలుకుడితే, అది చెప్పుకోలేని దొంగలు ఉలిక్కిపడుతూ ఉంటారు” అని ఓ క్షణం ఆగి... తాపీగా, “ఈ ఫోటోలో అమ్మాయి ఎవరు?” అని ప్రశ్నించింది.

బాడీ మీద బాంబు పడ్డట్టు ఆనందరావు ఉలిక్కిపడ్డాడు.

జయలక్ష్మి ఫోటో!

రాధ రావటానికి ముందే అక్కడి నుంచి తీసి పారేద్దామని అనుకుంటూనే మర్చిపోయాడు.

“ఏ అమ్మాయి ఫోటో?” సమాధానం ఆలోచించుకునే వ్యవధి కోసం అడిగాడు.

“ఏ ఫోటోనా?... నీకేమయినా రేచీకటి ఉందా? ఇదిగో ఇక్కడ చూడు”.

ఆనందరావు ఫోటో వైపు యథాలాపంగా చూసినట్టూ చూసి- “ఓ, ఇదా! మా పని మనిషిది.” అన్నాడు.

“మీ పని మనిషిదా?” ఆమె ఆశ్చర్యపోయింది.

“ఆఁ! అవును. రెండేళ్ళు నాగా లేకుండా పని చేసింది. ఉత్తమ పనిమనిషి పోటీ పెడితే ఆ అమ్మాయికే ప్రథమ బహుమతి వస్తుంది.”


“తమాషాగా ఉందే. బల్ల మీద పనిమనుషుల ఫోటోలు పెట్టుకోవటం నేనెక్కడా చూడలేదు.”

ఆ మాత్రం టైము చాలు కథ అల్లటానికి!

“దానికొక పెద్ద కథ ఉంది జయా!...” అన్నాడు.

“జయా?జయా ఏమిటి? నా పేరు రాధ.”

“అదే... రెండూ రెండు అక్షరాలే కదా... రాధా అనబోయి జయా అన్నాను!”



రాధ నవ్వేసింది.


"ఇంతకూ ఏవిటా పెద్ద కథ?"

"ఆ పనిమనిషి మా ఇంటి ఇల వేలుపు... మా కుటుంబం ఎన్నో ఇబ్బందుల్లో ఇరుక్కున్నప్పుడు... ఎన్నెన్నో త్యాగాలు చేసింది. జీతం తీసుకునేది కాదు. పక్కింటి వాళ్ళిచ్చిన జీతం కూడా తెచ్చి మాకిచ్చేది. మా అమ్మకు జబ్బు చేసినప్పుడు రక్తం ఇచ్చింది... మా నాన్నకు జబ్బు చేసినప్పుడు భగవద్గీత చదివి వినిపించేది. పిల్లలందరికీ చదువు చెప్పేది. తన ఆరోగ్యం కూడా లెక్క చేయకుండా మాకు సేవలు చేస్తూ ఆఖరి శ్వాస వదిలేసింది. అందుకే మా ఇంట్లో అందరి గుండెల్లోనూ, గదుల్లోనూ ఆమె ఫోటో ఉంటుంది."

## నవ్వు కొమ్మచ్చి



సరసి




"అయ్యో పాపం!"

"అవును, తలుచుకుంటే నాకేడుపొస్తోంది. ఒక్క నిముషం పక్క గదిలోకెళ్ళి ఏడ్చి వస్తానుండు..." కళ్ళొత్తుకుంటూ వెళ్ళి, నిముషం తరువాత కళ్ళు తుడుచుకుంటూ బాటిల్ తీసుకొచ్చాడు.

"మీ నాన్నగారి కోసం తెచ్చిన బాటిల్! చాలా ఖరీదయిన విస్కీ.. ఇది తాగయినా మన పెళ్ళికి ఒప్పుకుంటారన్న ఆశ." అంటూ ఉండగా కరెంటు పూర్తిగా పోయింది.

"అబ్బ! కరెంటు పోయినట్లుంది. అగ్గిపెట్టె ఎక్కడుంది?" అని అడిగింది.

"ఆ టేబుల్ పైన ఉంటుంది చూడు."

ఆమె వెళ్ళి చూసి... "ఎక్కడా కనిపించటం లేదే?" అన్నది.


"హుంః!... ఫోటోలో అమ్మాయి చీకట్లో అయినా కనబడుతుంది గానీ మిగతావి కనిపించవు. టేబిల్ క్రింద వంగి చూడు".

"చూస్తా గానీ నువ్వు దగ్గరకు రాకు..." అంటూ వంగింది.

"ఇక్కడా లేదు. అయినా అగ్గిపెట్టె టేబిల్ క్రింద ఎందుకు ఉంటుంది?"

"తడిమి చూడు. పోనీ నేను రానా? మా ఇల్లు కదా! నాకు ఈజీగా తెలుస్తుంది. చీకట్లో వెతకటం ఒక ఆర్టు" అంటూ ఆనందరావు అడుగు ముందుకు వేస్తూండగా...






రతీదేవి కెవ్వుమంది.

అతడి అడుగు ముందుకు పడితే రాధ కూడా (తనక్కాబోయే మొగుడే కదా అనుకుని) ఆనందరావు వైపు తను కూడా ఒక అడుగు ముందుకు వేసే ప్రమాదం ఉన్నదనీ, ఆ పక్కనే టేబిల్ టెన్నీసుబల్ల రెడీగా ఉన్నదనీ గ్రహించి, అటువంటి ప్రమాదం రాకుండా– "ఓం కామ దేవాయ పుష్పబాణాయ ధీమహి" అని భర్తని ప్రార్థించింది.

మన్మథుడు బాణాలు టపటపా కొట్టాడు.

ఎవరిని? రాధను కాదు..! తులసి అనే ప్రౌఢని!

చదువరీ... మధ్యలో ఈ తులసి ఎవరన్న ఆత్రము కాస్త ఆపుకొనుము. సమస్య నివారణ కోసము ముందుకు చదువుము. అగ్గిపెట్టె వెతకటం కోసం, టేబుల్ అంచు పట్టుకుని క్రిందికి వంగి నేలని తడుముతూన్న రాధ నడుము పెరాబోలా లా ఉన్నది.

"...నీ చరణ 'మూలాల' మధుపమునై వ్రాలి...పదకాభినయ కదన వ్రత దీక్ష బూని... కాంభోజి రాగాన నీ జఘనర్తన సేయ గజ..." అని పాడుకుంటూ ఆనందరావు అడుగు ముందుకు వేశాడు.

మరో అడుగు వేస్తే ఆమె జఘనం తగులు తుందనగా... ఫోన్ మోగింది.

ఒక్క గెంతులో ఫోన్ దగ్గరకు గెంతి, బల్ల తగిలి బోర్లా పడి, స్ప్రింగులా లేచి ఫోన్ అందుకుని...

"హలో!" అన్నాడు రాధ అందుకుంటుం దేమో అన్న భయంతో గాభరాగా.

"హలో ఆనంద్" తియ్యగా అంది అవతలి గొంతు.

"నేనూ తులసిని!"

ఆ పేరు తన తొంభైమూడో గర్ల్–ఫ్రెండుది అని గుర్తించి..." నువ్వా తులసీరావ్. హ్హా హ్హా హ్హా... బాగున్నావంట్రా?" అన్నాడు.

కవి బ్రహ్మకు క్షమాపణలతో.

"తులసీరావేమిటి? నన్ను మగాడిని చేసే స్తున్నావా? అప్పుడే మొహం మొత్తానా?" అట్నుంచి కోపంతో అడిగిందా అతివ.

"అది కాదు తులసీరావ్... నేను కొంచెం పనిలో అర్జెంటుగా... సారీ...కొంచెం అర్జెంటు పనిలో ఉన్నాను."


"నీ అర్జెంటు పనులు నాకు తెలుసులే... అయినా అవన్నీ నాకెందుకుగ్గానీ, రాత్రి పదింటికి నీ రూముకి వస్తున్నా!"

అదిరి పడి– "ఏమిటీ? ఇవ్వాళా? వద్దు. నాకు డేట్!" అన్నాడు.

"వ్హాట్" అని అరిచింది అట్నుంచి తులసి.

"అవును! ఈ రాత్రి ఆర్జీవి డేట్ ఇచ్చాడు. వెళ్ళాలి. అయినా నువ్వు రాసిన 'ఉదయంలో రాత్రి' కవిత వినిపించటానికే కదా! రేపు రాత్రికి రా. ఓకే?"

"ఏమిటి? కవితలు వినిపించాలా? నేనా? నా పేరు తులసీరావా? నీకేమయినా మతి పోయిందా?" **(సశేషం)**



# నవ్వులాట



గాంధీ మనోహర్, 98490 51846

## జిందగీ ఈజ్ బ్యూటిఫుల్

**జిందగీ అలియాస్ జీవితం తాము అనుకున్నట్టు వుండాలని ఎవరూ కోరుకోకూడదు. ఎందుకంటే జీవితం అనేది మనకు నచ్చినట్టు మనం ఆశించినట్టు వుండదు గాక వుండదు.**

మనం అనుకున్నవి లైఫ్‌లో కొన్ని జరగొచ్చు... మరికొన్ని జరగకపోవచ్చు. అందుచేత మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఈ కఠోర సత్యాన్ని దృష్టిలో పెట్టుకుని జీవితమనే గాలి పటాన్ని దాని మానాన దాన్ని వదిలేసి మన బతుకేదో బతికేయాలంటారు... ప్రవచనాలు చెప్పే దొడ్డ మనుషులు... మరీ మాట్లాడితే 'మనకు ఏమి రాసిపెట్టి వుందో అదే జరుగుతుంది' అని అనుకుని... జరిగిన దానికి, జరగని దానికి బాధపడుతూ కూర్చోకూడదని ఈ కథ చదివితే మీకే సమజైతది.

శోభన్ బాబు అసలు పేరు కొండబాబు.

కొండబాబు అందంగా వుండడు. అందుకే అందరూ కొండబాబుని శోభన్‌బాబు అని ఎగతాళిగా పిలుస్తూ వుంటారు.

కొండబాబుకు నిక్కర్లు వేసుకునే రోజుల నుండి ఓ కోరిక వుంది. తను అందంగా లేదు కాబట్టి తను పెళ్లి చేసుకోబోయే అమ్మాయి అయినా అందంగా ఉండాలని డీప్‌గా డిసైడ్ చేసుకున్నాడు.

అందుకోసమని అందంగా వున్న అమ్మాయిని చూసుకుని ప్రేమించాలని తద్వారా ఆ అమ్మాయినే పెళ్లి చేసుకోవాలని కొండబాబు మనోరథం.

కొండబాబు పదో తరగతి చదువుతున్నపుడు తన క్లాస్ మీట్ లీలావతి అనే అమ్మాయి చాలా అందంగా వుండేది. ఆ అమ్మాయిని ఎలాగైనా ప్రేమించి పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. ఆ అమ్మాయికి బెల్లం చిక్కీలంటే భలే ఇష్టం అని తెల్సి రోజూ కొని ఇచ్చేవాడు.

లీలావతి థ్యాంక్స్ అని చెప్పి తీసుకునేది.

అంతేకాదు కొండబాబు చూడగానే ఆహ్లాదంగా నవ్వేది. చనువుగా పక్కన కూర్చునేది.

కొండబాబుని లీలావతి ప్రేమిస్తోందని అందరూ అనుకున్నారు. కొండబాబుకు కూడా అలాగే అనిపించింది.

ఇహ ఆలశించినా ఆశాభంగం అవుతుందేమోనని తన అమూల్యమైన ప్రేమని లీలావతితో చెప్పి ఆ పిల్ల చేత 'ఓకే ..గో ఎహెడ్' అని అనిపించుకోవాలని ఆరాట పడ్డాడు.

ఓ శుభ దినమున లీలావతితో కొండబాబు తన లవ్వుని వ్యక్తం చేశాడు.

లీలావతి ఏడ్చుకుంటూ వెళ్లి ప్రిన్స్‌పాల్‌కి కంప్లైంట్ చేసింది. దాంతో కొండబాబుకు వార్నింగ్ ఇచ్చి వదిలేశారు... ఇది తెల్సుకున్న లీలావతి పేరంట్స్... ఆ అమ్మాయికి స్కూల్ మాన్పించి పెళ్లి చేసి అత్తారింటికి పంపేశారు.

కొన్నాళ్ళ తర్వాత ఈ ట్రోమా నుండి కోలుకున్న కొండబాబు తన ఫ్రెండ్ వాళ్ళ బంధువుల పెళ్ళికి వెళ్ళాడు. పెళ్లి కొడుకు తనలాగే అస్సలు అందంగా లేడు. సరికదా అతనికి బట్టతల కూడా వుంది. పెళ్లి కూతురు మాత్రం సినీ నటి సాయిపల్లవిలాగా అందంగా వుంది. అలాంటి అమ్మాయి ఇలాంటి అబ్బాయిని ఎందుకు పెళ్లి చేసుకుంటోందాని పెళ్ళికొచ్చి పనీ పాటలేని వాళ్ళని పట్టుకుని ఆరా తీశాడు.

పెళ్ళికొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజినీరనీ నెలకు రెండు లక్షలు సంపాదిస్తున్నాడనీ... అందుకే పెళ్ళికూతురు ఇష్టపడ ఆ అబ్బాయిని పెళ్లి చేసుకుంటోంది తెల్సుకున్నాడు.


ఈ ఇన్సిడెంట్ అనంతరం కొండబాబు ఎలాగైనా బాగా అంటే బాగా చదివి ఏదో ఒక ఉద్యోగం తెచ్చుకుని అప్పుడు అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకున్నాడు.

ఆ కోరిక మేరకు కొండబాబు స్లీప్ చదువు, డ్రింక్ చదువు,ఈట్ చదువు అన్నట్టు ఫ్రెండ్స్‌నీ ఎంటర్‌టైన్‌మెంట్‌ని ఆమడదూరంలో పెట్టి ఓన్లీ చదువుకోవడం మాత్రమే చేసేవాడు.

దీని వల్ల కొంతమంది ఫ్రెండ్స్ ఎగతాళి చేసేవాళ్ళు... మరి కొంతమంది కొండబాబు సిన్సియారిటీని సెన్స్‌లెస్‌గా భావించి మీమ్స్, జోక్స్ వేసుకుని నవ్వుకునేవాళ్ళు. కానీ కొండబాబు వాటిని ఇగ్నోర్ చేస్తూ చదువే లోకం, చదువే టార్గెట్‌గా ముందుకు సాగిపోసాగేడు.

ఇలావుండగా టెన్త్ క్లాస్ పరీక్షలు వచ్చాయి. కావల్సినంత సిలబస్ చదివి వుండటం వల్ల కొండబాబు బాగా రాసి ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయ్యాడు.






దాంతో ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ జాయిన్ అయ్యాడు కొండబాబు... అది కో ఎడ్యుకేషన్ కాలేజీ కావడం వల్ల అమ్మాయిలు కూడా వున్నారు.

కొండబాబు కాలేజీలో చేరిన తొలి రోజే తన క్లాస్ లో వున్న రీనా అనే అమ్మాయి తనకి చాలా అందంగా కనిపించింది. తనకే కాదు క్లాస్‌రూమ్‌లో వున్న ప్రతి కుర్రాడి మనసులో ఆ అమ్మాయి వుందని గ్రహించాడు. వాళ్ళ అందరినీ కాదని రీనాని తను దక్కించుకోవాలంటే పెద్ద యుద్ధమే చేయాలనుకున్నాడు. ఆ ప్రయత్నంలో భాగంగా రీనాతో పరిచయం పెంచుకోవాలని... ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఆ అమ్మాయికి పార్లే బిస్కెట్స్ అంటే ఇష్టం అని తెల్సి రోజు ఓ ఐదు రూపాయల పాకెటొకటి కొనిచ్చేవాడు. ఆ అమ్మాయి కూడా వద్దనకుండా తీసుకుని తిని ఆరగించేది.

కొండబాబు క్లాస్‌మేట్ సుబ్బు అనేవాడు చదువు గురించి పట్టించుకోకుండా క్లాస్‌రూమ్ లో తెగ అల్లరి చేసేవాడు. లెక్చరర్స్‌ని ఆట పట్టించేవాడు... సిగరెట్స్ తాగి అమ్మాయిల మీదికి పొగ వదిలేవాడు. అకారణంగా అందరితో గొడవలు పెట్టుకుని కొట్టేవాడు.

ఒకరోజు రీనాతో కొండబాబు మాట్లడడం చూసిన సుబ్బు 'నేను రీనాని లవ్ చేస్తున్నా... అది నా డాళింగ్. ఇంకెప్పుడూ దాని కేసి కూడా చూడద్దు!' అని వార్నింగ్ ఇచ్చాడు.

పద్ధతిగా వుంటూ బాగా చదువుకుంటూ వుండే తనని కాదని సుబ్బూలాంటి రోగ్‌ని రీనా ప్రేమించదన్న నమ్మకంతో వుండేవాడు కొండబాబు.

కానీ ఒక రోజు సుబ్బూని రీనా వెనకనుండి హగ్ చేసుకుని అతని బైక్‌లో వెళ్తుండడం చూసి దిమ్మతిరిగి పోయాడు.


దేవుడి మీద కోపం తెచ్చుకుని నాస్తికుడిగా మారిపోవాలన్నంత కోపం వచ్చింది తనకి. కానీ తనని తాను కంట్రోల్ చేసుకుని మళ్ళీ భక్తుడిగానే ఉండిపోయాడు.

ఆ తర్వాత తన క్లాస్‌మేట్ అయిన అనార్కలి అనే అమ్మాయి కొండబాబుని ఇష్టపడి ప్రేమించడం మొదలు పెట్టింది... అనార్కలి అనే అమ్మాయి చాలా అందంగా హిందీ హీరోయిన్ అలియాభట్‌లా వుంటుంది. కానీ ఆ అమ్మాయిది తన మతం కాదు. ఇంట్లో వాళ్ళు తమ ప్రేమకి ఒప్పుకోరేమోననే మీమాంసతో వుండేవాడు.

ఇది గ్రహించిన అనార్కలి ధైర్యం చెప్తూ కొండబాబుతో 'మన ప్రేమకి కామాలు, ఫుల్ స్టాప్‌లు పెట్టకు... మా ఇంట్లో వాళ్ళని నేను ఒప్పిస్తాను...యు డోంట్ వర్రీ!' అని అంది.

దాంతో అనార్కలే తన జీవిత భాగస్వామి అని కలలు కంటూ వున్నాడు కొండబాబు. విషయం తెలుసుకున్న అనార్కలి అన్నావాళ్ళు వచ్చి కొండబాబుని హాస్పిటల్లో అడ్మిట్ అయ్యే విధంగా కొట్టి 'మరోసారి మా చెల్లెలు గురించి నీ మనసులో అనుకున్నా... నిన్ను ప్రాణాలతో ఉండనీయం...' అని రిక్వెస్ట్ చేసుకుని వెళ్ళిపోయారు.

డాక్టర్ల పుణ్యమాని కొండబాబు వారం రోజుల్లో కోలుకుని హాస్పిటల్ నుండి కాలేజీకి వచ్చాడు. కాలేజీలో రీనా, అనార్కలి తప్ప మిగతా అమ్మాయిలు తనకి అందంగా కనిపించక పోవడంతో లవ్వుని పక్కన పెట్టి చదువు మీద కాన్సంట్రేట్ చేశాడు. దాంతో ఇంటర్మీడియట్ ఫస్ట్‌క్లాసులో పాస్ అయ్యాడు.



ఎంసెట్ రాసి డబుల్ డిజిట్ ర్యాంక్ సాధించాడు కొండబాబు. అందంగా వున్న అమ్మాయిల కాలేజీ ఏదో రీసెర్చ్ చేసి అందులో జాయిన్ అయ్యాడు.

కొండబాబు క్లాస్‌లో అమ్మాయిలు తొమ్మిది మంది వున్నారు... వాళ్ళల్లో సురభి అనే అమ్మాయి తప్ప ఇంకెవ్వరూ తనకి అందంగా కనిపించలేదు.

ఏదో ఒకటి చేసి సురభిని ప్రేమించి పెళ్లి పీటలు ఎక్కాలని... చాలా స్ట్రాంగ్‌గా డిసిషన్ తీసుకున్నాడు.

అదేంటో గానీ పట్టుమని టెన్ డేస్ గడవక ముందే కొండబాబుకు సురభి పరిచయం అవడం... ఇద్దరూ కల్సి సినిమాలకు... పబ్బులకు వెళ్ళడం కూడా జరిగిపోయింది.


కొండబాబు, సురభి... లవర్స్ అని కాలేజీ అంతా టాం టాం అయిపోయింది.

కాలేజీ స్టూడెంట్స్ అందరూ వాళ్ళని అఫీషియల్ లవర్స్ కింద జమ కట్టేశారు. ఇది కొండబాబుకి ఎంతో హ్యాపీగా అనిపించేది.

అందమైన సురభి తనకి ప్రస్తుతానికి లవర్‌గా, భవిష్యత్తు లో భార్యగా అవబోతున్నందుకు గర్వంగా ఫీల్ అయ్యేవాడు.

నాలుగేళ్ళు గిర్రున తిరిగాయి.

కొండబాబుతో పాటు సురభీది కూడా ఇంజినీరింగ్ కంప్లీట్ అయిపోయింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో కొండబాబుకు ఏదో చిన్న ఉద్యోగం వచ్చింది.




ప్రస్తుత పరిస్థితుల్లో సురభి తనకి దక్కకుండా పోతుందేమోనని అనుమానంతో కొండబాబు ఆమెను తొందరగా పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. సురభి పేరెంట్స్ కొండబాబుని తమ అల్లుడిగా చేసుకోడానికి ఒప్పుకున్నారు.

కొండబాబు,సురభిల వివాహమహోత్సవం జరుగుతోంది. ఇంతలో భగవాన్ అనే వాడు వచ్చి తను సురభి ప్రేమించుకున్నామనీ... చూడటానికి ఇబ్బంది కలిగించే విధంగా వాళ్ళిద్దరూ కల్సి తీయించుకున్న ఫోటోలని చూపెట్టాడు. దీంతో పెళ్లి క్యాన్సిల్ అయింది.

సురభి కూడా భగవాన్‌ని పెళ్లి చేసుకోడానికే ఒప్పుకుంది. అక్కడే అందరి సమక్షంలో సురభి మెడలో భగవాన్ తాళి కట్టేశాడు.

ఉన్నఫలంగా ఇద్దరూ హానీమూన్‌కు బయల్దేరి వెళ్ళిపోయారు.

మండపంలో కొండబాబు బేలగా కూర్చోని వున్నాడు. ఇంతలో పెళ్ళికి వచ్చిన వాళ్ళల్లో ప్రభవ అనే అమ్మాయి కొండబాబు దగ్గరకు వచ్చి- "నాకు తాళి కట్టు... నేను నిన్ను నా భర్తగా చేసుకుంటాను!"అంది.

ప్రభవ చాలా అందంగా వుంది. దాంతో ఆమె ఎవరో... ఆమె బ్యాక్‌గ్రౌండ్ ఏంటో అడక్కుండా... ఆమె మేడలో తాళి కట్టేశాడు.

మొత్తానికి అందంగా వున్న అమ్మాయిని పెళ్లి చేసుకోవాలన్న కొండబాబు మనసులో గూడు కట్టుకున్న చిరకాల ఆకాంక్ష అయితే నెరవేరింది.





## ప్రపంచ డయాబెటిస్ దినం, నవంబర్ 14 సందర్భంగా
## నిర్వహించిన

# నవ్వుతూ తగ్గుదాం!

## కార్టూన్ల పోటీ ఫలితాలు

**న్యాయనిర్ణేతలు**




డా॥ కె.కాంచన,
యు.ఎస్.ఎ




డా॥ వి.కమల,
గుంటూరు

**నిర్వహణ:**
**ఎస్.వి.ఆర్. డయాబెటిక్ కేర్ & రిసెర్చ్ సెంటర్,
గుంటూరు.**


**500 రూపాయలు చొప్పున
10 కార్టూన్లకు బహుమతులు**






















**బహుమతి ప్రదానోత్సవం**

జనవరి, 26 వతేదీ, సోమవారం,


విజయవాడ బందరురోడ్డులో రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న

'బాలోత్సవ భవన్‌లో'

సాయంకాలం 6గంటలకు.

# పండగనాడు....

గంగాధర్ వడ్లమన్నాటి, 9908445969




"ఇదిగోండి... హైదరాబాద్‌లో ఉన్న మన అబ్బాయితో మాట్లాడుతూ, మీ వాచీ బయట స్కూటర్ మీద పెట్టి మర్చిపోయారు." అని చేతికిచ్చి... ఇవ్వగానే, కంగారుగా...

"హమ్మ! ఎంత పని జరిగిపోయింది, అలా ఎలా మర్చిపోయాను చెప్మా!... పోనిలే ఇవాళ నేను లేచిన వేళా విశేషం బావుంది. లేదంటే వాచీ డబ్బు శేషం అయ్యేది. అదృష్టం!... ఎవరూ దీన్ని పట్టుకు పోలేదు!" అని దాన్ని గబుక్కున అందుకుని, ఒకసారి జాగ్రత్తగా చూసుకున్నాడు శేఖరం.

అతని కంగారు గమనించిన లక్ష్మమ్మ, చిత్రంగా అతని వంక చూస్తూ– "సరిపోయింది! ఆ పాత బోడి రేడియం వాచీకి ఇంత కంగారు పడిపోవడం ఎందుకండీ? చోద్యం కాకపోతేనూ..." అడిగింది బుగ్గ నొక్కుకుంటూ.

"పిచ్చి మొద్దా! వివరం తెలియకుండా విషయం మద్లాడకు. ఇది రేడియం వాచీ అని ఎవరు చెప్పారు నీకు? ఇది డైమండ్ వాచ్!!"




ఆ మాట వింటూనే... కళ్ళు పెద్దవి చేసి కొయ్యబారిపోతూ–"ఏ...ఏవిటి! ఇది డైమండ్ వాచా?... మరి మీరే చెప్పారు కదా? ఇది రేడియం వాచీ అని!"అంది బుగ్ర గోక్కుంటూ.

"అవును! నేనే ఈ డైమండ్ వాచీని రేడియం వాచీ అని చెప్పాను. అలా ఎందుకు చెప్పానంటే, మన ఇంట్లో పనిమనిషి ఉంది. బయటికి వెళ్ళేటప్పుడు కార్ డ్రైవర్ ఉంటాడు... నీకు చెప్తే, నీ నోట్లో ఆవగింజ కూడా దాగదు.


అందుకనే దీనిని రేడియం వాచీ అని... చెప్పాను. అసలే రోజులు బాలేదు. ఎవరి బుద్ధులు ఎప్పుడు ఎలా మార తాయో మనం చెప్పలేం... అందుకనే దూరం ఆలోచించి, ఈ డైమండ్ వాచిని... రేడియం వాచి అని చెప్తున్నాను. నీకు తెలియని ఇంకొక విషయం ఏవిటంటే, నా మెడలో ఉన్నది వెండి చైన్ అనుకుంటు న్నావు కదా! కాదు... అది వెండి కోటింగ్ ఉన్న ప్లాటినం చైన్. ఎవరూ దాని మీద కన్నేయకుండా ముందు జాగ్రత్తగా అలా. ఎందుకంటే, ఈ రోజుల్లో మన జాగ్రత్తలో మనం ఉండటం ఎంతైనా మంచిది కదా!" అంటూ చేతికి ఆ వాచ్ ని పెట్టుకున్నాడు.

ఆ తర్వాత లక్ష్మమ్మ, దీర్ఘంగా నిట్టూరుస్తూ– "మీది దురాలోచనో లేక దూరాలోచనో

అర్థం కావడంలేదు. మీరు భూమ్మీద కాదు,అంతరిక్షంలో గ్రహాంతర వాసిగా పుట్టాల్సిన వ్యక్తి." అని నెత్తి కొట్టుకుంది.

ఆ తర్వాత ఏదో గుర్తుకు వచ్చినట్టు... "అది సరేగానీ, మన అల్లుడు, అమ్మాయి ఈ సంక్రాంతి పండక్కి వచ్చారనే స్పృహ ఉందా మీకు?" అడిగిందామె కారంగా చూస్తూ.

"ఎందుకు లేదూ... అల్లుడు,అమ్మాయి సంక్రాంతికి నాలుగు రోజులు ముందే వచ్చారు. గొలుసులో పూసల్లా, మనతో కలిసిపోయి చక్కగా పండగ జరుపుకున్నారు. అయితే ఏవిటిప్పుడు?" అడిగాడు చిరాగ్గా.




"ఏవిటా?... రేపు అల్లుడు, అమ్మాయి బయలుదేరి వెళ్ళిపోతున్నారు. ఇంకా అల్లుడికి ఒక చిన్న బంగారు ఉంగరం కూడా మీరు కొని ఉంచలేదు. పైగా రేపు వెళ్ళేటప్పుడు ఏం పెట్టకుండా ఉత్తి చేతులతో అల్లుడిని ఎలా సాగనంపాలని ఒక్కసారైనా ఆలోచించారా? నాకైతే చాలా సిగ్గుగా ఉంది. దయచేసి, మీ అతి జాగ్రత్తతో ఏదీ పెట్టకుండా మాత్రం పంపకండి!" అంది.

"ఈ విషయమై నువ్ మరీ గుండా పిండైపోకు. అల్లుడికి ఇది రెండో సంవత్సరం, కొత్తల్లుడు కాదు కదా? ఎందుకు మరీ ఆ బెరుకు. నేను, అల్లుడు వెళ్ళేటప్పుడు, అల్లుడుగారూ, ఓ బంగారు ఉంగరం కొంటానూ, మీరు కాదనకూడదు అంటాను. అప్పుడు అల్లుడు మొహమాటానికి పోయి... వద్దు! నాకేం వద్దు మామ గారు అంటాడు. ఎందుకంటే అల్లుడికి అసలే మొహమాటం ఎక్కువ కదా! దాంతో నేను కొంచెం చేతులు నలుపుకుని, కొంత ఇబ్బంది నటిస్తూ... సరే అనేస్తాను. దాంతో ఉంగరం డబ్బు మిగిలిపోతుంది. ఎలా ఉంది నా ఐడియా?!" అన్నాడు కనుబొమ్మలు ఎగరేస్తూ.

"కోట్లున్న కుభేరుడు... దిష్టి కొబ్బరి చిప్పలు ఏరుకు తిన్నంత దరిద్రంగా ఉంది మీ ఆలోచన. కనుక ఇలాంటి దినం కూడు కక్కుర్తి ఐడియాలు వద్దండీ... మంచి వాళ్ళతో ఆటలు అస్సలు వద్దు. రివర్స్ అయితే, మీ బుర్ర రిపేర్‌కొస్తుంది.కనుక ఇదిగోండి, మీకు చెప్పకుండా వెళ్లి గోల్డ్‌రింగ్ కొని తెచ్చాను... ఎందుకంటే, మీ జాగ్రత్త సంగతి నాకు తెలుసు. కనుక మీరు మాయ మాటలు మాట్లాడి ఈ ఉంగరం ఉంచేసుకోకండి. ఈ బంగారు ఉంగరం అల్లుడికే ఇచ్చేయండి. ఆనక అల్లుడుగారు మనసులో ఏదైనా కచ్చి పెట్టుకుంటే, మనం చచ్చి ఊరు కుంటాం... కనుక పుచ్చు ఆలోచనలకి పోకుండా, అచ్చంగా నేను చెప్పినట్టు చేయండి." అంది ఆ ఉంగరం చేతికి అందిస్తూ!

"నీది మరీ పాతకాలం రోత చాదస్తం, పావలాకి ముప్పావలా భయపడిపోతావ్. నువ్వు ఏం వర్రీ కాకు, రేపు ఈ ఉంగరం అల్లుడికి ఇస్తాలే!" చెప్పాడు ఆ ఉంగరం కాస్త నిర్లక్ష్యంగా అందుకుంటూ...

తర్వాత రోజు, అల్లుడు వెళ్లే ముందు, శేఖరం వచ్చి- "అల్లుడుగారూ! బంగారు రింగ్ మీ కోసం కొన్నాను. మీరు తీసుకోరని తెలిసినా... మీ అత్తయ్యతో పోరు పడలేక కొన్నాను! ఉంచండి..." అన్నాడు ఉంగరాన్ని అందిస్తూ.

"భలే వారే మావయ్య! మీ ఆశీర్వాదం ఉంటే చాలు. ఇవన్నీ అవసరం లేదు. ఈ ఉంగరం మీ దగ్గరే ఉంచండి!" అన్నాడు చిరునవ్వుతో.

దాంతో, తన పథకం పారినందుకు, శేఖరం లోలోనే తెగ సంతోష పడిపోయాడు. కానీ, పైకి మాట వరసకి... "మీరు ఏం తీసుకోనంటే ఎలా? నా మనసు ఏదోలా ఉంది అల్లుడుగారు!" అన్నాడు లేని బాధ నటిస్తూ.

"మీరు అంత బాధ పడుతున్నారు కాబట్టి, ఒక పని చేయండి. మీరు మరోలా అనుకోకపోతే, మీ చేతికున్న ఆ పాత రేడియం వాచి నాకు ఇవ్వండి!... మీ గుర్తుగా ఉంచుకుంటాను, అది చాలు మావయ్యా నాకు!" అన్నాడు.

దాంతో సడెన్‌గా ఎవరో నెత్తిన సుత్తితో కొట్టినట్టు అనిపించి, కళ్ళు బైర్లు కమ్మాయ్ శేఖరానికి.

కక్కలేక, మింగలేక, ఏం చెప్పాలో పాలుపోక... అటు ఇటు పిచ్చి చూపులు చూస్తూ ఉండగా...

"ఏటయ్యగారూ! ఇంకా ఏదో ఆలోచిస్తున్నారు. బంగారం లాంటి మీ అల్లుడుగారు, బంగారం కాదని, పండగనాడు మీ పాతవాచి అడుగుతున్నారు, ఇచ్చేయండయ్యగారు!" అని పనమ్మాయి అనడంతో, మాడిన మొహంతో... ఏడవలేక నవ్వుతూ ఆ వాచి తీసి అల్లుడికి ఇచ్చేశాడు.

దాంతో లక్ష్మమ్మ, శేఖరం వైపు చూసి, మంచి శాస్తే జరిగింది అనుకుంది మనసులో నవ్వాపుకుంటూ.



# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2026

## సందర్భంగా నిర్వహిస్తున్న

# కార్టూన్ పోటీలు



**డా౹౹ కె.వి.రమణగారి ఆశీస్సులతో...**

తొలి తెలుగు కార్టూనిస్టు **శ్రీ తలిశెట్టి రామారావు జయంతి-మే,20,**

తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా

హాస్యానందం నిర్వహిస్తున్న

ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి.



## తలిశెట్టి రామారావు పురస్కారం

**40,000 రూపాయల నగదు బహుమతులు**

ఇరవై ముగ్గురికి

| | |
|---|---|
| మొదటి బహుమతి- | రూ.10,000 + ప్రశంసాపత్రం |
| రెండవ బహుమతి- | రూ.6,000 + ప్రశంసాపత్రం |
| మూడవ బహుమతి- | రూ.4,000 + ప్రశంసాపత్రం |
| విశిష్ట బహుమతులు (20)- | రూ.1000 + ప్రశంసాపత్రం |

మీరు పంపే కార్టూన్లు
ఏ పోటీకి అనేది స్పష్టంగా రాయాలి!

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-

**hasyanandampoteelu@gmail.com**

**నిబంధనలు:**

- ✦ 300dpi లో స్కాన్ చేసి... jpeg ఫార్మెట్‌లో మెయిల్ చేయండి.
- ✦ అశ్లీల కార్టూన్లు పంపవద్దు.
- ✦ ఒకరు 4 కార్టూన్లు మాత్రమే పంపాలి.
- ✦ పరిశీలనలో ఉన్నవి, కాపీ కార్టూన్లు పంపవద్దు.
- ✦ కార్టూన్ అటాచ్ చేసేటప్పుడు మీ పేరు ఫోన్ నెంబరు తప్పనిసరిగా రాయాలి
- ✦ న్యాయనిర్ణేతలచే ఎన్నుకోబడిన కార్టూన్లకు బహుమతులు ఇవ్వబడు తుంది. ఈ విషయమై ఎలాంటి వాదోపవాదాలకు తావుండదు.
- ✦ బహుమతి పొందని కార్టూన్లు సాధారణ ప్రచురణకింద హాస్యానందంలో ప్రచురించబడదు.
- ✦ ఫలితాలు హాస్యానందం మే,2026 సంచికలో ప్రచురించబడుతుంది.




## శేఖర్ అవార్డు-2026

**10,000 రూపాయల నగదు బహుమతి**

ఒక్కరికే!

ప్రముఖ కార్టూనిస్టు శ్రీ శేఖర్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న

## శేఖర్ అవార్డు-2026

కార్టూన్ పోటీకి 'కుక్క ప్రేమలు' అనే అంశంతో

కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

## కార్టూన్లు మాకు చేరవలసిన చివరాఖరి తేదీ

**1, ఏప్రిల్, 2026**



## బాపురమణ కార్టూన్ పురస్కారం-2026

**8,000 రూపాయల నగదు బహుమతి**

ఒక్కరికే!

2025 జనవరి నుండి 2026 జనవరి దాకా

ఏ మీడియాలోనైనా మీరు వేసిన కార్టూన్‌లోంచి

మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒకటి పంపిస్తే

వాటిలో ఒకదానికి బాపురమణ పురస్కారం ఇస్తూ

సన్మానించాలని నిర్ణయించాము.

**బహుమతి ప్రదానోత్సవం మే, 20న హైదరాబాద్‌లో నిర్వహించబడుతుంది.**




## బ్రహ్మానంద పురస్కారం-2026

**5,000 రూపాయల నగదు బహుమతి**

ఐదు గురికి

(ఒకొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పన)

సోదర కార్టూనిస్టుల కళా విన్యాసాలకు ఆనందించాలని...

'కళారత్న' శ్రీబ్నిం గారు

**క్యాప్షన్‌లెస్**

కార్టూన్ పోటీని నిర్వహిస్తున్నారు.

(పర్యావరణం కార్టూన్లు వద్దు బాబోయ్)

## అక్షజ్ఞ పురస్కారం-2026

**10,000 రూపాయల నగదు బహుమతి**

పదిమందికి

(ఒకొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పన)

అక్షజ్ఞ పబ్లికేషన్ వారు నిర్వహిస్తున్న

ఈ కార్టూన్ పోటీ అంశం: **పుస్తక ప్రేమ**

(భార్యాభర్తల మధ్య జోకులు నిషిద్ధం)

# చిన్న పొరపాటు జరిగింది!

పొత్తూరి విజయలక్ష్మి, 9949059007

**"నేను రెడీ అవుతాను నువ్వు క్యాబ్ బుక్ చెయ్ శ్రీమతి !" పురమాయించాడు శ్రీరామ్.**

**"మీరు తయారయ్యాక బుక్ చేస్తా శ్రీవారూ" అంది వైదేహి.**

**"క్రిందటి సారి క్యాబ్ వచ్చిన అరగంటకి కూడా మీరు తయారవడం పూర్తి కాలేదు. వాడు కాస్తా క్యాన్సిల్ చేసి పోయాడు. యాభై రూపాయల ఆవదం!... నాకు తెలియక అడుగుతాను... పెళ్లికి అంటే పంచ కట్టులో వెళ్ళడం అవసరమా! తమరు పంచె సింగారించే సరికి గంట పడుతుంది." అంది వైదేహి.**

"మరి పెళ్లి అంటే సాంప్రదాయ రీతిలో వెళ్లొద్దా?...మీరు పట్టు చీరె కట్టి నగలు దిగవేసుకుని తయారైతే మేము రోజూ లాగానే వెళ్లాలా?" అన్నాడు.

"పనిలో పనిగా పండిత శాలువా కప్పుకుని తలమీద ఓ టోపీ కూడా పెట్టుకుంటే ఇంకా పద్ధతిగా వుంటుంది."

"వెధవ వెటకారాలకేం తక్కువ లేదు." అన్నాడు.

"తర్వాత తన్నుకు చావచ్చు. ముందు తయారవండి!... బోలెడు దూరం వెళ్ళాలి...." విసుక్కుంది.

ఇద్దరూ తయారై క్యాబ్ పిలిపించుకుని... బయలుదేరారు.

ఎక్కడో సాగర్ రోడ్‌లో కళ్యాణ మంటపం! గమ్యం చేరేసరికి గంట పైన పట్టింది.

"ఓరి దేవుడా! మరీ తిరణాల లో లాగా వున్నారు జనం!" అంది.

"సదాశివరావు గారికి ఒక్కడే కొడుకు. ఈ మాత్రం ఉండరా ఏంటి!?"అన్నాడు.

ఇద్దరూ లోపలికి వెళ్లారు.

గుమ్మంలో ఘనస్వాగతం. పన్నీరు జల్లి గులాబీ చేతికిచ్చి ఆదరంగా పలకరించారు అక్కడ ఉన్న అమ్మాయిలు.

లోపలికి వెళ్ళగానే పానీయం.

స్టేజి మీద ఇసక వేస్తేరాలకుండా జనం.

పెద్ద క్యూ...

"ఇప్పుడు నిలబడితే గంటకు గానీ మన ఛాన్స్ రాదు... ఈలోగా భోంచేసి వద్దాం పదండి!" అంది.

ఇద్దరూ అటు వెళ్లారు.

"పనసకాయ బిర్యానీ,జామ కాయ ఆవకాయ. రొటీన్ వంటలకు భిన్నంగా వున్నాయి కదూ?" అంది.

"అవును!...కానీ నాకో చిన్న అనుమానం. పళ్ల దగ్గర పెట్టాల్సినవి వండి ఇక్కడ పెట్టేరు కదా?అక్కడ బీరకాయ సొరకాయ తరిగి పెట్టి వుంటారా!" అన్నాడు.

"ఇలాటి పిచ్చి ఆలోచనలు మీకే వస్తాయి అని గుర్రుగా చూసింది.

భోజనం తంతు ముగించుకు వచ్చే సరికి మరింత పెరిగింది క్యూ.

"ఓరి దేవుడా! ఇందాకే నయం... అప్పుడే క్యూలో నుంచొని స్టేజ్ మీదకు వెళ్ళుంటే బాగుండేది...భోజనం భోజనం అని తోలుకు పోయావు ఇప్పుడు చూడు!" అన్నాడు.

"అలా చేస్తే అక్కడ భోజనాల దగ్గర క్యూలో నిలబడాల్సిన వచ్చేది." అంది.

మళ్ళీ స్టేజి వైపు చూసారు.

"మన వల్ల కాదు. ఎవరైనా తెలిసిన వాళ్లకి ఈ కవర్ ఇచ్చేద్దాం!" అన్నాడు.

"బాగుండదు అయినా లక్షలు ఖర్చు పెట్టిన వాళ్లకి మనం ఇచ్చే అర్థ వెయ్యిన్నూట పద హార్లు తక్కువైపోయిందా పదండి వెడదాం. ఈ సారి కలిసినప్పుడు ఇవ్వచ్చు!""అన్నది.

"బావుండదేమో! పోనీ అలా వెనక నుండి వెళ్ళి సదాశివరావుగారినీ ఓ మారు పలకరించి వస్తాను." అన్నాడు శ్రీరామ్.


"ఇదే మరి అయోమయం అంటే! ఆయన స్టేజి మీదనే వుండి వుంటారు... అక్కడికి వెళ్లేటయితే అక్షింతలు వేసే రావచ్చు కదా!"

"పక్కనించీ వెళ్ళొస్తా!" అన్నాడు.

"క్యూలో ఉన్న వాళ్ళు తిట్టి పోస్తారు... ఇప్పుడు అంతదూరం తోసుకుంటూ వెళ్ల డానికి ప్రయత్నం చేస్తే ఈ పంచె కాళ్ళకి అడ్డం పడి బోర్లా పడితే ఆగం అయిపోతుంది. నాలుగు రోజులు అయ్యాక తీరిగ్గా ఫోన్ చేసి మాట్లాడండి." అంటూ ఆపేసింది.

మళ్లీ క్యాబ్ బుక్ చేసుకుని ఇంటికి వచ్చారు.

✦✦✦



మర్నాడు పొద్దున షెల్ఫ్ సర్దుతూ...

"ఇదేవిటీ?!" అని గావు కేక పెట్టింది.

"ఏమిటీ ఏమైందని?..." అడిగాడు.

"సదాశివరావుగారి అబ్బాయి పెళ్ళి శుభలేఖ."

"అవును పెళ్ళి శుభలేఖ! వాళ్లు పిలిచారు మనం వెళ్ళాము అందులో అంత కేకలు పెట్టడానికి ఏముంది?!"అన్నాడు.

"నామొహం! పెళ్లి మొన్న... మనం నిన్న వెళ్ళాము."

"ఏంటి? మతి ఏమైనా పోయిందా?... నిన్నేగా పెళ్ళి!"

"కాదు మొన్న. ఇదిగో శుభలేఖలో స్పష్టంగా ఉంది 22వ తారీకు!"

"భలే చిత్రంగా ఉంది!.. మొన్న పెళ్ళి అని శుభలేఖలు వేయించి నిన్న పెళ్లి చేశారు!" ఆశ్చర్యంగా అన్నాడు.

"మీ తలకాయ! సదాశివరావుగారి ఇంట్లో పెళ్లి మొన్ననే అయి పోయింది... మనం నిన్న ఇంకెవరింట్లో పెళ్ళికో వెళ్ళాం!"

"అదే నేను అనుకున్నా... తెలిసిన మొహం ఒక్కటి కనిపించలేదు ఏమిటాని!... ఎక్కడో ఉండి ఉంటారులే... అనీ నాకు నేనే సర్ది చెప్పుకున్నా."

"పెళ్లికి వెళదాం పెళ్ళికి వెళ్ళాలి అని హడావిడి పడిపోయి పరిగెత్తు కుంటూ పోకుండా పెళ్ళి ఎప్పుడో చూసుకో వద్దా !" విసుక్కుంది.


"నీకు ఉన్నాయి కదా నిలుపు నిదానం!... నువ్వు చూసుకో పోయావా?"

"మీరు అంత ధీమాగా వుంటే మీరు చూసుకున్నారు అనుకున్నా?

"ఎప్పుడు చూసుకునేవాడిని ఈసారి ఏదో పొరపాటు అయి పోయింది."

"ఖర్మ ! ముక్కూ మొహం తెలియని వాళ్ళింట్లో పెళ్ళికి వెళ్ళి భోజనం చేసి వచ్చాము... అదీ పంచె కట్టుకుని పద్ధతిగా! పోనీ వాళ్లకు గిఫ్ట్ ఇస్తే సరిపోయేది అంటే అదీ ఇవ్వలేదు... ఎవరో ఏమిటో?..." మొహ మాట పడి పోయింది వైదేహి.

"కావాలని చేశామా? వాళ్ళింట్లో అప్పనంగా భోంచేసాం అనే కదా



నీ బాధ! దానికి సొల్యూషన్ నేను చెప్తాను. ఆ హాలు వాళ్లకి ఫోన్ చేసి నిన్న మనం వెళ్ళిన పెళ్ళి వాళ్ళ వివరాలు కనుక్కుని వాళ్ళకి ఓ అయిదు వందల పేటీయం చేసేస్తా! బాకీ చెల్లు."

"చాల్లే వూరుకోండి!... అదేదో పాత సిని మాలో పొట్టి ప్రసాదు మా ఆవిడ అనుకుని ప్రసాదరావుగారి భార్యను కావిలించుకున్నా అని ఊరందరికీ టముకు వేసినట్టు ఉంటుం ది మీరు పేటీఎంలో డబ్బులు పంపించటం. అయిన భాగవతం చాలు. నోరు మూసుకుని ఊరుకోండి... ఇకమీదట హడావిడిగా సాంప్ర దాయ దుస్తులు ధరించి పెళ్ళికి బయలుదేర కుండా ఎవరి పెళ్లి ఎప్పుడు ఎక్కడ అని చూసు కుని మరీ బయలుదేరండి." అనేసింది.

✦✦✦

ఆవిడ దాచాలని చూసినా రహస్యం దాగ లేదు.

పెళ్ళిళ్ల సీజన్... ఆ నెలలో పది పెళ్ళిళ్లు ఉన్నాయి... వెళ్లిన చోట ఇది ఫలానా వారి పెళ్లేనా అని పదిమందిని అడగటం మొదలు పెట్టాడు శ్రీరామ్.

ఎందుకు అన్నిసార్లు అడుగుతున్నావు అంటే ఆ మధ్యన నాకు ఒక చేదు అనుభవం ఎదుర యింది సాంబశివరావుగారి ఇంట్లో పెళ్ళి అను కుని ఇంకెక్కడికో వెళ్ళిపోయాం!" అంటూ అడిగిన వాడికి అడగని వాడికీ కూడా చెప్పటం...

"అదేవిటి వైదేహీ! పొరబాటున ఇంకెవరి ఇంట్లో పెళ్ళికో వెళ్ళారుట కదా!... అంత అయోమయం ఏవిటే?..." అని అందరూ అడగటం.

"అతి రహస్యం బట్టబయలు అంటే ఇదే. అందర్లోనూ పరువు తీసేసారు!...ఛ!! ఏం మనిషో!" అంది వైదేహి.

"అన్నింటికీ నన్నే అంటావు. సర్లే... గతం గతః నువ్వు అన్నీ పనులూ నా నెత్తిన పడేసి ఫోను ముందేసుకుని కూచోకుండా ఎవరి పెళ్ళి ఎప్పుడు ఎక్కడ అని కాస్త చూసుకుంటూ వుండు. మళ్లీ ఇంకోసారి ఇలా జరిగితే మన పరువు పోతుంది. జాగ్రత్తగా ఉండాలి సుమా" అని హెచ్చరించాడు శ్రీరామ్!

AKSHAGNA PUBLICATIONS

# అక్షజ్ఞ పబ్లికేషన్స్

## దశమవార్షికోత్సవం



**కళలన్నీ దీపాలే! ఆ దీపాలకి ప్రమిద, ఒత్తి, నూనె ప్రాణాధారాలు!**
**అలాంటి కళోద్ధారకులు... కళాపోషకులు... అభినవాంధ్రభోజులకు**
**మనసా శిరసా ప్రశాంసాంజలి అందిస్తూ ...**
**అక్షజ్ఞ దశమ వార్షికోత్సవం సంబరాలు నిర్వహించారు.**

ది.27, డిశంబర్,2025న హైదరాబాద్‌లో జరిగిన ఈ మహోత్సవానికి... మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ **ఈటెల రాజేందర్,** అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ **మండలి బుద్ధ ప్రసాద్,** పూర్వ తెలంగాణ సలహాదారులు **డా॥కె.వి. రమణాచారి** ఐఏఎస్(రి) సాంస్కృతిక బంధు శ్రీ **సారిపల్లి కొండలరావు,** సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ **వసుమర్తి రామలింగ శాస్త్రి,** ప్రముఖ ప్రవచనకర్త **శ్రీమతి అనంతలక్ష్మీ**గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రథసారధుల– 'రసమయి' శ్రీ **ఎంకే రాము,** 'వంశీ' శ్రీ **రామరాజు,** 'యువకళావాహిని' శ్రీ **లంక లక్ష్మీనారాయణ,** 'కిన్నెర ఆర్ట్ థియేటర్స్' శ్రీ **మద్దాలి రఘురాం,** 'సంగమం' శ్రీ **సంజయ్ కిషోర్,** 'సత్కళ భారతి' శ్రీ **జి. సత్యనారాయణ,** 'శిఖరం' శ్రీ **కృష్ణ**–ఈ సత్కారం అందుకున్నారు. ఈ సభలో ఐదు పుస్తకాలు ఆవిష్కరించబడింది.

'అక్షజ్ఞ వెంకట్, శ్రీమతి డా.విద్యాభార్గవి నిర్వహించిన ఈ సభకు రూపకల్పన చేసింది 'కళారత్న' బ్నింగారు.

# హాస్యానందం తో నేను!

**2003లో** హాస్యానందం సంపూర్ణ హాస్య పత్రికను మార్కెట్లో చూడగానే చెప్పలేని ఆనందం వేసింది. నా కోసమే పత్రిక వెలువడిందన్న అనుభూతి కలిగింది.

వెతుక్కుంటూ ఆఫీసుకు వెళ్లి రాముగారిని కలిసి ఈ మధ్యనే కార్టూన్లు గీస్తున్నానని చెప్పి పరిచయం చేసుకున్నాను. నాకు తోచినట్టు గీసి నెలనెలా ఆఫీసుకు వెళ్లి ఇచ్చేవాడిని. వాటిలో కొన్ని ప్రచురించేవారు.

హాస్యానందం నెల నెలా ఒకటో తారీకున వస్తోందంటే ఆ క్రెడిట్ అంతా రాము గారికే దక్కుతుంది.

మొదటి సంచిక నుండి ఇప్పటి దాకా ప్రతి సంచికను ఒక ప్రత్యేక సంచికగా తీర్చిదిద్దుతున్న రాముగారి కృషి అభినందనీయం.

స్వాతి, జ్యోతి వంటి అగ్రశ్రేణి పత్రికలలో పని చేసిన అనుభవం ఉండబట్టే హాస్యానందం పత్రికని ఇంత అందంగా తీసుకొస్తున్నారు.

కార్టూనిస్టులను ప్రోత్సహించే ఉద్దేశంతో సెంటర్ స్ప్రెడ్‌లో కార్టూన్ బుక్ వేయడం, హాస్య నటుల ప్రత్యేక సంచికలు తేవడం, ప్రముఖులతో ఇంటర్వ్యూలు, కార్టూనిస్టుల పరిచయాలు... ముఖ్యంగా అగ్రశ్రేణి రచయితలు మల్లాది, యండమూరి వంటి వారి రచనలు రావడం, సుభానీ గారి అంతర్జాతీయ కార్టూన్ పోటీల వివరాలు అన్నీ ప్రత్యేకతలే.

ఇక కార్టూన్ పోటీల గురించి చెప్పనే అక్కరలేదు.

ప్రతి పోటీ ఒక యజ్ఞం లాగా చేస్తారు.

అసలు ప్రకటన ఇవ్వడం దగ్గర నుండి సర్టిఫికెట్లను ప్రచురించి ఫంక్షన్ చేసేదాకా నిద్రపోరు. పేజీని ముస్తాబు చేయడం రాము గారి తరువాతే. కార్టూన్ లోని పాత్రలు సైతం 'హైలెట్' అయ్యేలా మేకప్ చేస్తారు.

మొదటి నుండి ఇప్పటిదాకా ఈ 23 ఏళ్ల కాలంలో వచ్చిన మార్పు లను గమనిస్తే నాకే కాదు ఎవరికైనా ఆశ్చర్యం వేస్తుంది.

ఎంతమంది కార్టూనిస్టులు, అభిమానులు ఒకటవ తేదీ కోసం ఎదురు చూస్తారో చెప్పనక్కరలేదు. ఎన్నో కొత్త టెక్నిక్‌లను నేర్చుకుంటూ పత్రికకు మరింత అందాన్ని అద్దుతున్నారు. కార్టూన్లే కాకుండా హాస్య రచనలకు మొదటి నుండీ అవకాశం ఇస్తున్నారు.

అలా రచయితగా ఎదిగిన వారిలో వల్లమన్నాటి గంగాధర్ గారిని ముఖ్యులుగా చెప్పుకోవచ్చు.

జయదేవ్‌గారి కార్టూన్ల నుండి నేడు కొత్తగా గీస్తున్న వారి కార్టూన్లను కూడా హాస్యానందంలో చూస్తున్నాం.

హాస్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రచురిస్తారనడానికి హాస్యానందంలో ప్రచురించబడిన నా కథలు సాక్ష్యం.

నాతో 'అవార్డులోయ్ అవార్డులు' శీర్షికన పాతిక కథలు రాయించి, ప్రచురించి నాలోని కథకుణ్ణి మేల్కొల్పింది హాస్యానందం. ఆస్పూర్తి తోటి రాసిన రెండు కథలు స్వాతిలో హాస్య కథలుగా ప్రచురింపబడ్డాయి.

మల్లాది, జయదేవ్ గారి పుస్తకాల నుండి ఎన్నో పుస్తకాలకు సమీక్ష చేసే అవకాశం నాకు కలిగింది.

పేరడీ సాంగ్స్ రాశాను.

సామెతలతో కార్టూన్లు గీశాను. పాత గీతలు కొత్త రాతలు, సినిమా బొమ్మలు వంటి శీర్షికలు నిర్వహించాను.

సెంటర్ స్ప్రెడ్‌లో నా కార్టూన్‌లు వచ్చాయి. దెయ్యం సబ్జెక్టు పై కార్టూన్లు గీయించిన పుణ్యం కూడా రాముగారిదే.

ఎవరి వద్దా ఏమీ ఆశించకుండా చేసుకుంటూ వెళుతున్నారు. అందుకే కేవీవీ సత్యనారాయణగారి వంటి కార్టూన్ ప్రియులు కూడా నెలనెలా కార్టూనిస్టులను ప్రోత్సహిస్తున్నారు.

ఇప్పటిదాకా రాముగారు రకరకాల ఫంక్షన్లకు ప్రచురించిన ముఖచిత్రాలు, ఆహ్వానపత్రాలు, సర్టిఫికెట్లు కలిపి ఒక బుక్కుగా వస్తే బాగుండును అనిపిస్తూ ఉంటుంది.

భరణిగారి దగ్గర నుండి ఎందరో సినీనటుల, ప్రముఖుల చేతుల మీదుగా ఎన్నో బహుమతులు అందుకోవడం మరిచిపోలేని విషయం.

రాముగారు శరీరం... హాస్యానందం ఆత్మ!


రెంటినీ విడదీయలేం. అందుకే రాముగారిని మనం అంతా 'హాస్యానందం రాము' గారిగా మార్చేశాం.

హాస్యానికి పెద్దపీట వేస్తూ కష్టనష్టాలను బయటికి చెప్పకుండా ఓర్పుతో భరిస్తున్న రాముగారి కృషికి పత్రికా రంగంలోని ఎన్నో అవార్డులు రావాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదిస్తున్నాను.



**–డాక్టర్ రావెళ్ళ శ్రీనివాసరావు,**
**ప్రధాన కార్యదర్శి**
**'ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం'**






మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! **21**

# ప్రేమ్ (సెల్ఫీ)

**నా** పేరు ప్రేమ రామచంద్రరావు. నేను ప్రభుత్వ ఉపాధ్యాయుడను మరియు కార్టూనిస్టుని. నేను పుట్టిన గ్రామం శృంగవరపుకోట,విజయనగరం జిల్లా. మా నాన్నగారు ప్రేమ నిర్మలానంద. తల్లి ప్రేమ సూర్యకాంతం.భార్య ప్రశాంతి, పిల్లలు-అన్వి ఆనంద్(పాప), నిర్మల్ ఆనంద్(బాబు).


నాకు చిన్నప్పటినుండి బొమ్మలు గీయడం ఇష్టం. నేను నా స్కూల్ పిల్లలకు బొమ్మలు నేర్పించి వారిని అనేక చిత్రకళ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించి వారికి అనేక మెడల్స్ వచ్చేలా చేసి చిత్రకళపై మక్కువ పెంచేలా కృషిచేసినందుకు సంతోషంగా ఉంది.

చిన్నప్పుడు లైబ్రరీకి కథలు చదవడానికి వెళ్లే నాకు వాటిని చదవడం, ఆనందించడం నేర్చుకున్నాను. నేను కార్టూన్లు గీయడానికి 2013 లో ప్రయత్నించి నాకు నేనే సంతోషించేవాడిని. మొదట్లో నా కలం పేరు 'P.Ramachandrarao' అని రాసే వాడిని.అది పెద్దదిగా ఉందని 'ప్రేమ' అని నా ఇంటి పేరు కలం పేరుగా మార్చాను. కొందరు ఆ కలం పేరు చూసి లేడీ కార్టూనిస్ట్ అనుకునేవారు. అందుకని మరలా నా కలం పేరును 'ప్రేమ్' గా మార్చుకున్నాను.(ప్రముఖ కార్టూనిస్ట్ బాలిగారి సలహా మేరకు)

ఒకరోజు హాస్యానందం మ్యాగజైన్ దొరికింది.అందులో కార్టూన్స్ ప్రచురిస్తారన్న విషయం తెలుసుకుని కార్టూన్స్ పంపాను. నా మొదటి కార్టూన్ 2016 అక్టోబర్‌లో హాస్యానందంలో పబ్లిష్ అవ్వడం చాలా ఆనందాన్నిచ్చింది. నా మొదటి కార్టూన్ కి 200/-బహుమతి కూడా వచ్చింది. నేను కూడా కార్టూన్స్ వేయగలను అనే భరోసానిచ్చారు శ్రీ జయదేవ్‌గారు. అలా రాను రాను కార్టూనిస్టుల ఆలోచనలు,ఎలాగీస్తున్నారు అన్న విషయాలను పరిశీలిస్తూ..ఇప్పటికీ నేర్చుకుంటూ కార్టూన్స్ గీస్తున్నాను. చాలా కార్టూన్ పోటీలలో బహుమతులు వచ్చాయి.ఈ మధ్యకాలంలో AP స్టేట్ గవర్నమెంట్ ముద్రించే పాఠ్యపుస్తకాలలో కొన్ని బొమ్మలు (3,4,5,6 తరగతులలో) వేసే అవకాశం రావడం నా అదృష్టం. అదేవిధంగా అంగన్వాడీ పిల్లల పాఠ్యపుస్తకంలోను బొమ్మలు వేసాను. కార్టూన్స్ అనేవి చాలా గొప్పవి. అందునా తెలుగు కార్టూన్స్ ఇంకా గొప్పవి.


ఈ మంచి అవకాశం ఇచ్చి నన్ను గుర్తించిన హాస్యానందం ఎడిటర్ రాము గారికి ప్రత్యేక ధన్యవాదములుతో


-మీ 'ప్రేమ్' టీచర్, కార్టూనిస్ట్.















ఆన్లైన్ క్లాస్
వస్తుంది చూడు!
వద్దు! ఫోన్ చూస్తే
పాడైపోతాను
అన్నావు కదా!!
ప్రేమ్...



లావు తగ్గడం ఎలా.. అనడిగితే...
కోపంతో వాటిని బయట పడేస్తారేం!!
ప్రేమ్...



కాస్తాగండి ప్రభు!! నా కోర్కెల చీటీ
ఇక్కడెక్కడో ఉండాలి!!!
ప్రేమ్...


OLD AGE HOME
మనల్ని పండక్కి
పిలవడానికొచ్చారా!!
పండుగ వంటలు ఎలా చేయాలో
అడగడానికి
వచ్చారు!!
ప్రేమ్...


?!
ప్రేమ్


కొన్ని న్యూట్రెండ్స్ మన కోసమే పుడతాయేమో గురూ!
ప్రేమ్ ...


వృద్ధాశ్రమం.....
బాయ్ డాడ్!!
మనబ్బాయేనండి
మేం బ్రతికుండగా
నువ్వుకూడా ఇక్కడ
చేరతావనుకోలేదురా....
వెల్‌కం !!
ప్రేమ్...


కెవ్!!
వావ్!!
ఇండియా
చైనా
ప్రేమ్...

# టిట్ ఫర్ టాట్

సి.హెచ్.ప్రతాప్, 98660 71785

**పదేళ్లకు ఒకసారి వచ్చే గ్రహణం ఎలా ఖచ్చితంగా వస్తుందో... ఐదేళ్లకోసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడగానే లంబకోణపురం ఎమ్మెల్యే శ్రీమహావీర ప్రసాద్ మాయావతి గారు కూడా అదే ఖచ్చితత్వంతో దర్శనమిచ్చారు.**

**ఐదేళ్లుగా నియోజకవర్గంలో కనిపించని ఆయన, ఎన్నికల సైరన్ మోగగానే "అయ్యో! నేను ఇంకా ఎమ్మెల్యేనేనా?" అన్నట్టుగా నిద్రలేచారు.**

ఆయనని ప్రజలు చివరిసారిగా చూసింది గెలుపు రోజునే!.. అప్పటి నుంచి ఆయన దర్శనం దొరకడం అంటే చల్లని ఎండలో మంచు దొరకడంలాంటిది. ప్రజా సమస్యలు అంటే జ్వరం పట్టినట్టు చెమటలు పట్టి, అభివృద్ధి పనులంటే నిద్ర మందు వేసుకున్నట్టు కన్నులు మూసేసేవారు.

ఎన్నికల కాలం మొదలయ్యాగానే... తెల్లటి కారు మీద దస్టు తుడిచి, నల్లటి గ్లాసులు వేసుకుని, పక్కన నాలుగు భక్తులతో...'మహానేత రీఎంట్రీ' సీన్ మొదలైంది.

బొబ్బరయ్య కూడలికి వాహనం చేరగానే కారు దిగారు...కానీ వెంటనే రాజకీయ కరెంట్ షాక్! ఐదేళ్ల క్రితం తన పేరుతో కట్టిన అభివృద్ధి శిలాఫలకం కనిపించలేదు. దాని స్థానంలో మాత్రం పెద్దగా మెరిసే పోస్టర్–

"మా 'అదృశ్య నాయకుడు'కు స్వాగతం!"

"మిస్సింగ్ ఎమ్మెల్యే!"


ఫోటో కింద రాసుంది ఇలా రాసుంది–

"ఈ అదృశ్య నాయకుడి ఆచూకీ తెలిపిన వారికి ఇన్నాళ్లుగా ఖర్చు పెట్టకుండా దాచిన అభివృద్ధి నిధుల్లోంచి తగిన బహుమతి ఇవ్వబడును!"

అదే సమయంలో మరో అద్భుతం!

సుమారు యాభైమంది ప్రజలు, ముఖ్యంగా మహిళలు,చేతుల్లో రాగి చెంబులు పట్టుకుని, ఎమ్మెల్యే ముందు వరుసగా నిలబడ్డారు. ఇది స్వాగతమా?.. నిరసనమా?... అని ఎమ్మెల్యే మెదడు హ్యాంగ్ అయింది.

ఐదేళ్ల క్రితం "ప్రతి ఇంటికి మరుగుదొడ్డి" అని గర్జించిన మహావీర ప్రసాద్ గారి మాట చివరికి గాలిలో కలిసిపోయింది.




వాగ్దానం మాత్రమే నిలిచింది...కానీ మరుగుదొడ్లు మాత్రం కలల్లో కూడా కనిపించలేదు. అందుకే ఈసారి ప్రజలు చేతులు మీద కూర్చోలేదు, కొత్త తరహా రాజకీయ థియేటర్ మొదలుపెట్టి, వాగ్దానాలనే ప్రధాన పాత్రలుగా వేదికపై నిలిపేశారు!

ముందుకు వచ్చిన పెద్దమ్మ కాకమ్మ నవ్వుతూ...

"అయ్యా ఎమ్మెల్యే గారూ! మీరు కట్టిస్తా నన్న మరుగుదొడ్లు ఇంకా కలలలోనే ఉన్నాయి. మేము మాత్రం రోజూ నిజ జీవితంలోనే కష్టపడుతున్నాం. మీ రాక సందర్భంగా... అదిగో, మా దినచర్యకు రెడీగా ఉన్నాం! ఈసారి మీ ముందే మేము మా దినచర్య నిర్వహించబోతున్నాం!..." అంటూ చెంబును గాల్లోకి ఎత్తింది.

తర్వాత సుంకర తాత వచ్చాడు.

"మీ వాగ్దానాలు మా జీవితాల్లో దీపంలా వెలిగాయి... కానీ కరెంట్ లేకుండా! అందుకే, ఈ ఐదేళ్లు మా ఇంట్లో ఉన్న ఈ లాంతరును మీ సన్మానానికి తెచ్చా!" అని కారు ముందు పెట్టాడు.

ఎలాగో తప్పించుకుని ఎమ్మెల్యే స్కూల్ వైపు వెళ్లాడు.

అక్కడ పిల్లల చేతిలో బేనర్లు...

"మాకు మూత్రశాలలు వద్దు సార్... మీరు పెట్టిన శంకుస్థాపన శిలాఫలకం అయినా ఇవ్వండి. కూర్చుని ఉపశమనం పొందడానికైనా పనికొస్తుంది!"

ఇంతలో నెమ్మదిగా ముందుకు వచ్చిన రామశాస్త్రి తాత. కళ్లలో కోపం లేదు... కానీ కడుపులో నిండిన బాధ.

"నాన్నా! ఎమ్మెల్యే గారూ! ప్రజాప్రతినిధి అంటే జీతం తీసుకునే బాస్ కాదు... జవాబుదారీగా పనిచేసే ఉద్యోగి. మీరు వేసిన రోడ్లు ఇప్పుడు కాలువలయ్యాయి. అందులో పడి ప్రాణాలు పోయాయి. మీ నిధులు ఎక్కడికి మాయమయ్యాయో తెలియదు...కానీ మా బతుకులు మాత్రం గుంతల్లో పడిపోయాయి!"

ఇక చాలు! ఎమ్మెల్యే ముఖం ఎరుపుగా, ఆకు పచ్చగా, నీలంలా... రంగుల తాళ పత్రంలా మారిపోయింది.

గాబరాగా చెమటలు కార్చుకుంటూ... చెమట కంపు కొడుతున్న చేతి రుమాలుతో ముఖం తుడుచుకుంటూ నలిగిపోయిన ఖద్దరు బట్టలు సర్దుకుంటూ...

"ఈరోజుకి ఈ సన్మానం చాలురా! ఇలాం టివి ఇంకోసారి జరిగితే, మన అభివృద్ధి శిలా ఫలకమే నేలమట్టం అవుతుంది!" అని సెక్రె టరీతో గట్టిగా అన్నాడు.

డ్రైవరు మొదట గేర్ వేయకముందే... ఎమ్మెల్యే సీట్లో వాలిపోయి...

"రేపటినుంచి ప్రచారం మొదలు... కానీ ఈ ఊరిని మాత్రం బ్లాక్ చేయ్యి. వేరే గ్రామం నుండి మన ప్రచారం మొదలు పెడదాం! ఈ ఊరివారి ఓట్లకు మంగళం పాడాల్సిందే!" అని సెక్రెటరితో చెప్పుకొని బాధపడ్డాడు.

కారు దుమ్ము రేపుకుంటూ, వెనుక బురద నీళ్లు ఎగసి కారు గాలిలో కలిసిపోయింది. ప్రజలు కాసేపు చూస్తూ నిలబడ్డారు, తర్వాత ఒక్కసారిగా హర్షధ్వానాలు వినిపించాయి.

"చూశారుగా! బాగానే పరిగెత్తాడు! ముఖం చూపే ధైర్యం లేక పారిపోయాడు!.." అని నవ్వుతూ అరిచారు.

ఒక వృద్ధుడు గంభీరంగా అన్నాడు–

"ఇదే సరైన మందు! మేము ఐదేళ్లు ఎదురు చూశాం, ఈ రోజు మా ఓర్పుకి చక్కని ప్రతి ఫలం దొరికింది. నాయకుడికి సరైన 'తీరుకి తీర్పు' చికిత్స ఇచ్చాం!"




జనాల్లో హాస్యం, ఆగ్రహం కల గలసి, ఊరంతా ఒకే మాట విని పించింది...

"మా నాయకుడు కాదు బాబూ! ఇది మాయమైపోయిన మారాజు!"

లంబకోణపురం ప్రజలు... ఆ రోజు ఒక అద్భుతమైన రాజకీయ సత్యానికి పునర్విరామం పెట్టారు.

ప్రజలు నోరు మూసుకుం టారు... కానీ మెదడును మూసు కోరు!

ఐదేళ్లు మింగిన మాటలు, కుండలో పెట్టిన పాలులా కాదు... పొయ్యి మీద మర్చిపోయిన పాలులా ఒక్క సారిగా పొంగి పొర్లాయి.

ఎన్నికల ఉదయం రాగానే, ఇన్నాళ్ల నిశ్శబ్దం అగ్నిపర్వతం కాదు...పూర్తి ప్రెషర్ కుక్కర్‌లా సీటీ వేసి పేలింది!

ఆ రోజు బల్లెట్ పెట్టె కేవలం పెట్టె కాదు... ప్రజల చేతిలో ఉన్న తీర్పు యంత్రం... ఓటు అంటే సాదా గుర్తు కాదు... నాయకుల అబద్ధాలపై వేసిన తుదిముద్ర. ప్రజల కోపం అంటే న్యాయస్థానం తీర్పు కాదు...అది అమలు అయ్యే శిక్ష!

నాయకుల మోసం అంటే కథ కాదు...

అది ఎన్నికల రోజునే... కాలి పోయే రాజకీయ అగ్నికీల!

# ఇండియన్ ఇంక్
## భారతీయ కార్టూనిస్టులు

**ప్రతి నెలా ఇతర భాషలకు చెందిన ఒక భారతీయ కార్టూనిస్టుల పరిచయం**

**నిర్వహణ: నాగిశెట్టి**

ఈ నెల కార్టూనిస్ట్-

**రాకేశ్** (మలయాళం కార్టూనిస్ట్, యానిమేటర్)

**ఈ** నెల చక్కటి గీతలు గీసే, మలయాళ భాషకు చెందిన ఒక మంచి కార్టూనిస్టుని పరిచయం చేస్తున్నాను.

వారి అసలు పేరు పి.రాధాకృష్ణన్. ఒక్కసారి వీరి బొమ్మలు చూస్తే ఏ పాఠకుడైనా సరే, కార్టూనిస్ట్ అయినా సరే ఆ బొమ్మలతో ప్రేమలో పడవలసిందే.

ఒక కార్టూన్ బొమ్మకు సంబంధించిన 100 శాతం లక్షణాలు వీరి ప్రతి బొమ్మలో కనిపిస్తాయి. వీరి గురించి తెలుసుకుందాం.


04.07.1969లో జన్మించి, తమిళనాడులో చదువు పూర్తి చేసిన వీరు రాకేశ్ పేరుతో కార్టూన్లు వేస్తారు. వీరు మంచి యానిమేటర్ కూడా. చిత్రాలకు సంబంధించిన పూర్తి జ్ఞానం వీరి దగ్గర ఉంది.

వీరి తల్లి తండ్రులు శ్రీ పద్మనాభన్ నాయర్, శ్రీమతి ఇందిర. భార్య శ్రీమతి వి.గిరిజ. కూతుళ్ళు గాయత్రి, శృతి, ప్రీతి.

వీరి కూతురు గాయత్రి కూడా ఒక డ్రాయింగ్ టీచర్ అవడం గమనార్హం.

వీరికి యానిమేషన్ ఫిల్మ్ మేకింగ్, కాన్సెప్ట్ డెవలప్‌మెంట్, క్యారెక్టర్ డిజైన్, స్టోరీబోర్డ్, లే-అవుట్, డైరెక్షన్, టీచింగ్ యానిమేషన్ ఫండమెంటల్స్/ప్రిన్సిపల్స్ వంటి విషయాలలో 36 సంవత్సరాల అనుభవం ఉంది.

శ్రీ రాకేశ్ కేరళ రాష్ట్ర పాఠశాల సిలబస్ పాఠ్య పుస్తకాలకు మరియు మలయాళం మిషన్, డీపీఈపీ (DPEP) పాఠ్య పుస్తకాలకు తరచుగా ఇలస్ట్రేషన్లు (బొమ్మలు) అందిస్తూ ఉంటారు. SCERT, SAKHI, Kila,












Woodpecker, Madhyamam, బాలభూమి, బలరామ మరియు మలయాళం వీక్లీ (ఇండియన్ ఎక్స్‌ప్రెస్) వంటి వాటికి కూడా క్రమం తప్పకుండా తన రచనలని అందించారు.

వివిధ మేగజైన్‌లకి ఇల్లస్ట్రేషన్స్ అందిస్తున్నారు.

శ్రీ రాకేశ్ చిత్ర విద్యాలయలో ఒక సంవత్సరపు డ్రాయింగ్ కోర్సులో డిప్లొమా, మరియు టూన్ జ్ యానిమేషన్‌లో యానిమేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తి చేశారు.

అలాగే కేరళ యూనివర్సిటీ, అమృత విశ్వ విద్యాపీఠం (డీమ్డ్ యూనివర్సిటీ), మరియు కే. ఆర్.నారాయణన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ (కొట్టాయం)లలో కన్వర్జెన్స్ మీడియా (Convergence Media) పై తరగతులు బోధించడం జరిగింది. ఇంకా కేరళ రాష్ట్ర చలచిత్ర అకాడమీ, అరీనా యానిమేషన్ అకాడమీ, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్, టూన్ జ్ అకాడమీ, మరియు సీ–డిట్ (C-DIT) లలో యానిమేషన్ తరగతులు బోధిస్తున్నారు.



కైరళీ ఛానెల్‌లో ప్రసారమైన 'పాఠశాల' (Padasala) అనే టీవీ షోను సమర్పించారు (Presented). విక్టర్స్ ఛానెల్‌లో యానిమేషన్‌పై ఉన్న ఆకర్షణకు సంబంధించిన టీవీ షోను కూడా సమర్పించారు.

ప్రస్తుతం వీరు కాన్సెప్ట్ ఫ్యాక్టరీలో యానిమేషన్ మరియు డిజైన్, యానిమేషన్ ప్రీ ప్రొడక్షన్, యానిమేషన్ ట్రైనింగ్ విభాగాలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈయన కేరళలో జరిగిన నేషనల్ గేమ్స్ కి మాస్కట్ డిజైన్ చేశారు.

వీరి కార్యక్రమాలు అన్నీ చాలా ప్రజాదరణ పొందాయి. వీరి చిత్రాలు చూస్తుంటే పరిపూర్ణత కోసం ఎంత శ్రద్ధ తీసుకుంటారో ఇట్టే అర్థం అవుతుంది. వీరి చేత్రాల ద్వారా ఎందరో ప్రేరణ పొందుతున్నారనేది నిర్వివాదాంశం. వీరు ప్రతీ రోజూ ఫేస్‌బుక్‌లో అనేక చిత్రాలని పోస్ట్ చేస్తూ ఉంటాయి. అన్నీ విభిన్నంగా చూడ ముచ్చటగా నేర్చుకోవాలనుకున్నవారికి చక్కటి పాఠాలుగా ఉపయోగపడతాయి.

నేను మంచి కార్టూనిస్ట్ అనిపించుకోవాలనుకున్న ప్రతీ కార్టూనిస్టూ వీరిలా వేయగలగాలని కోరుకుంటాను.

మన కార్టూనిస్ట్ మిత్రులు మరియు హాస్యానందం పాఠకుల కోసం వారి ఫేస్‌బుక్, బ్లాగ్ వివరాలని క్రింద ఇచ్చాను. వీరికి ఫేస్ బుక్ లో మన కార్టూనిస్ట్ మిత్రులు మరియు పాఠకుల్లో కార్టూన్లు నేర్చుకోవాలనుకునేవారు తప్పకుండా ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టండి.

https://www.facebook.com/rakesh.rakeshpnair.9

www.rakeshcartoonz.blogspot.com

"ప్రగతిశీల వాతావరణంలో, సవాలుతో కూడిన, అభివృద్ధికి అవకాశం ఉన్న స్థానాన్ని పొందాలని వీరి లక్ష్యం. ఇలస్ట్రేషన్, కాన్సెప్ట్ డిజైన్ మరియు స్టోరీబోర్డింగ్లో ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించి, ప్రభావవంతమైన విజువల్ ప్రాజెక్ట్‌లకు సహకారం అందించడానికి కృషి. క్యారెక్టర్ డిజైన్, వ్యంగ్య చిత్రం (కార్టూన్/క్యారికేచర్), యానిమేషన్ డైరెక్షన్ మరియు శిక్షణ వంటి రంగాలలో నైపుణ్యాలను ఉపయోగించుకోవాలని, మరింత మెరుగుపరుచుకోవాలని వీరి ఆకాంక్ష." వీరి ఆకాంక్షలు సఫలం కావాలని మనందరం ఆశిద్దాం.



# సేవలానంతం

రామకూరు లక్ష్మీమణి, 8885428841




**మార్కెట్లో హడావిడిగా నడుస్తున్నాడు మకతిక.**

**ఇంతలో అతని స్నేహితుడు ఎదురు వస్తూ కనిపించాడు.**

**"ఏంటి హడావిడిగా ఎక్కడికి వెళుతున్నావు? ఏంటి ఇంత పెద్ద సంచి పట్టు కున్నావు? ఏదైనా ఊరు వెళ్తున్నావా??" ప్రశ్నల వర్షం కురిపించాడు స్నేహితుడు మతిగిరి.**

**"అయ్యో నా కర్మ! ఇంట్లో అన్ని రిపేర్‌కి వచ్చాయి... రిపేర్ చేయిద్దాం అని తీసుకెళుతున్నా!"**

**"సరే పద నేను కూడా నీకు తోడు వస్తాను."**

ఇద్దరి పేర్లు తమాషాగా ఉన్నాయేమిటి అనుకుంటున్నారా?

మకతిక అన్నిటికి ఒకటే తికమక, గాభరా పడుతూ ఉంటాడని అందరూ అతన్ని అలా మడతేసి పిలుస్తూ ఉంటారు.

ఇక అతని ఫ్రెండ్ మతిగిరి కూడా అతని లాంటి వాడే. మతి తప్పి గిరగిరా ఎటో తిరుగుతూ ఉంటాడు.

మార్కెట్లో మకతిక వెంట మతిగిరి...ఇద్దరూ అటుఇటూ చూసుకుంటూ నడుస్తూ ఉన్నారు.

ఇద్దరు కలిసి-'సేవలానంతం ఇక్కడ అన్ని సేవలు లభించును... సర్వీసెస్ అవైలబెల్'... అన్న బోర్డు చూసి ఆ షాప్‌లోకి వెళ్లారు.

వీళ్ళు వెళ్ళంగానే... ఫైవ్‌స్టార్ హోటల్ ముందు మహారాజ పోజులో నుంచున్న సెక్యూరిటీ గార్డ్ మాదిరి... వంగి నమస్కరిస్తూ ఆహ్వానించాడు ఒకతను.

"రండి! మీకు నేను ఏమి సేవ చేయగలను?" అంటూ వినయంగా అడిగాడు.

మతిగిరి ఆ షాప్ అంతా కలయతిరుగుతున్నాడు.

"ఇక్కడ రిపేర్ చేస్తారా? నా దగ్గర ఇదిగో ఈ వస్తువులు అన్ని పాడయ్యాయి...ఇంతేకాదు... ఇంకా ఇంట్లో కూడా కొన్ని ఎలక్ట్రికల్ రిపేర్‌లు చేయాలి." అంటూ మకతిక తను తెచ్చిన సంచీలోంచి వస్తువులు ఒక్కొక్కటీ బయటకు తియ్యడం మొదలు పెట్టాడు.

మ్యాజిక్ చేసేవాళ్ళు తమ మాయజాలంతో సంచీలోంచి వస్తువులు తీసినట్లు... ఒక టార్చ్‌లైట్, ఒక మిక్సీ, ఒక అలారమ్ క్లాక్, ఒక పాత టేప్ రికార్డర్, రాయని పెన్నులు, పనిచెయ్యని రిస్ట్ వాచీలు, టి.వి. రిమోట్...ఇలా అన్నీ ఒక్కొక్కటి... బయటికి తీశాడు.

అన్నీ తీసేటప్పటికి అలిసిపోయాడు...

కాసేపు ఆయాసం తీర్చుకుని... "ఇవన్నీ పాడయ్యాయి... రిపేర్ చేసి పెట్టాలి." అన్నాడు మకతిక.

మకతిక బయటపెట్టిన వస్తువుల వంక వెర్రి మొహం వేసుకుని చూస్తూ...

"ఇక్కడ ఎలాంటి రిపేర్లు చెయ్యమండీ." అన్నాడు ఆ వ్యక్తి.

"మరి సేవలానంతం... అన్ని సేవలు ఇచ్చట చేయ బడును... సర్వీసెస్ అవైలబెల్... అని బోర్డు పెట్టుకున్నారు కదండీ! చచ్చి చెడీ మోసుకొచ్చాను... ఇక్కడ రిపేర్లు చేస్తారేమోనని..."

"లేదండి!... నా పేరు సేవల అనంతం!...ఇంటి పేరు సేవల! నాపేరు అనంతం... బోర్డు రాస్తున్నప్పుడు జరిగిన పొరపాటు... క్షమించాలి! మీరు ఎప్పుడైనా... ఎక్కడైనా డబ్బులు పోగొట్టుకుంటే, ఆ పోగొట్టుకున్న డబ్బులు ఎవరు తీసుకున్నారు అనేది నేను కనిపెట్టి చెప్పగలుగుతాను. అంతే కాదు మీకు ఎక్కడ ఏ పోలీస్‌స్టేషన్‌లో ఏ సర్వీస్ దొరుకు తుందో, ఏదైనా కేసు నిమిత్తం ఏ లాయర్ దగ్గరకు వెళ్ళాలో లాంటి విషయాల్లో సలహాలు ఇస్తూంటాను. అదే నా సేవ!"

"సరేలే ఉద్ధరించినట్లు ఉంది నువ్వూ... నీ సేవా!"

"చెప్పండి! నేను మీకు ఏ సేవ చేయగలను!!" అంటూ ఇంకా వినయంగా అతను మహారాజు పోజ్ పెట్టి మళ్లీ అన్నాడు.

అసలే తిక్కతిక్కగా ఉన్న మకతికకి ఇంకా తిక్కగా అని పించి... విసురుగా వస్తువులన్నీ సంచీలో వేసుకుని బయ టకు వచ్చేశాడు.

ఫ్రెండ్ మతిగిరికి ఏమీ అర్థం కాక అతని వెంటే పరుగె త్తాడు బయటికి.

మళ్లీ నడవడం మొదలు పెట్టారు...రిపేర్ సెంటర్ కోసం గాలిస్తూ.

ఈసారి మకతిక జాగ్రత్త పడ్డాడు. రిపేర్‌లు చేయబడును అన్న బోర్డ్ చూసుకుని మరీ వెళ్ళాలి అనుకున్నాడు.

అలా అక్కడ ఎన్ని షాపులు తిరిగాడో దేవుడికెఱుక.

ఆ వస్తువులు అన్నీ ఒకే చోట రిపేర్ చేయించుకోవాలి అని అడుగుతూ ఉంటే... వాళ్ళు అన్నీ ఇక్కడ చెయ్యము, కొన్ని వేరే చోట చేయించుకోండి! అని చెప్తూ వచ్చారు.

కోపం వచ్చి... విసురుగా అన్నీ సంచీలో పడేసుకుని బయటకు వచ్చేవాడు.


అలా మధ్యాహ్నం వరకూ తను తెచ్చిన వస్తువులన్నీ ఒకే చోట రిపేర్ చేసే షాపుల కోసం తిరిగి, తిరిగి ఆకలి, నీరసంతో అవన్నీ పట్టుకుని ఇంటిదారి పట్టాడు మకతిక మహాశయుడు.

ఈలోపున అతని ఫ్రెండ్ మతిగిరి రోడ్డులో దిక్కులు చూసుకుంటూ ఏటో వెళ్ళిపోయాడు.

## పాలపర్తి సంధ్యారాణి
అధ్యక్షురాలు
## శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్
హైదరాబాద్

**శ్రీమతి పాలపర్తి సంధ్యారాణిగారు** వారి తండ్రిగారు **కీ.శే. పాలపర్తి వేణు గోపాల శేష సాయి గారి** జయంతి (జనవరి 18) సందర్భంగా ఒక కార్టూన్‌కి... వారి అమ్మాయి **చి. గొట్టుముక్కల సాయి వేణు గీతిక** పుట్టిన్రోజు (జనవరి 16) సందర్భంగా మరో కార్టూన్‌కి (మహిళా కార్టూనిస్టు) బహుమతులు ఇస్తున్నారు.

**ఒక్కో కార్టూన్‌కి**
**1000 రూపాయలు చొప్పున బహుమతి**








# సినిమా తీద్దామా?

## సీన్ సీన్‌కో రైటర్!

**గొలుసు సీరియల్**

**ఈ నెల రచయితలు: ✦ శ్రీకాంత్ అవధానుల ✦ హిమబిందు రామకృష్ణ ✦ చిత్తూరు సుజాత**

### పండెండవ సీన్‌– శ్రీకాంత్ అవధానుల

(గత సంచిక తరువాయి)

"మీ వాళ్లకి కొంచెం వినయం ఎక్కువోయ్!" అన్నాడు శేషాచలం.

"చదువు ఎలాగూ అబ్బలేదనీ, ఎందుకైనా పనికొస్తుందని వినయం నేర్చాను. మావాడు వాళ్ళావిడకి నేర్పుకొన్నాడు." అన్నాడు బైరావి గర్వంగా.

శేషాచలానికి ఓ ఐడియా వచ్చింది.

'హమ్మయ్య! నిన్న మస్తాన్ గాడి గురించి సుయోధనరావు చెప్పినప్పటి నుంచీ మ్యూజిక్ డైరెక్టరు గురించే ఆలోచిస్తున్నాను. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్టు, ఫ్రీగా బైరావు దొరికాడు... అలానే అక్కడక్కడ కామెడీకి ఈ పిల్లలిద్దరూను...' అనుకున్నాడు శేషాచలం తృప్తిగా.

"ఏమాలోచిస్తున్నావు శేషూ?"

ఒక్కసారి తేరుకుని... "సర్సరే ముందు సామాను అదీ సద్దుకో!... నీతో చాలా పనుంది నాకు! సాయంత్రం అలా కాఫీ తాగుతూ మాట్లాడుకుందాం."

హుషారుగా చెప్పేసి... ఏకనాధంకి ఫోను కలిపాడు శేషాచలం.

### పదమూడవ సీన్‌– హిమబిందు రామకృష్ణ

> **ఫ్లాష్‌బ్యాక్**
>
> శేషాచలం పదవీ విరమణ చేశాక, వచ్చిన డబ్బులలో మిగిలిన ఓ లక్ష రూపాయతో తన చుట్టూ ఉన్న వాళ్ళని వాడుకుని ఒక చిన్న ఓటీటీ సినిమా తియ్యాలన్న ఉద్దేశంతో పరిచయస్థులను వాడుకునే క్రమంలో...

ఫోనెత్తిన ఏకనాథం...

"చెప్పండి చలంగారూ! వర్క్‌షాప్ రెండవ సెషన్‌కి వచ్చేయమంటారా? ఎంత త్వరగా వర్క్‌షాప్ పూర్తయిపోతే అంత త్వరగా కెమెరాను అద్దెకు తెచ్చేసుకుని షూటింగ్ మొదలు పెట్టేద్దాం. ఏమంటారు?... ఏమీ మాట్లాడటం లేదేం?" శేషాచలానికి మాట మాత్రమైనా పలికే అవకాశమివ్వకుండా ఏకధాటిగా చెప్పు కెళ్ళిపోయాడు.

"నీ ఉత్సాహాన్ని ఉడుతలెత్తుకెళ్ళ! నాకంటే ఆతురతతో ఉన్నావుకదయ్యా! గ్యాప్ ఇస్తేనేగా నేను మాట్లాడటానికి!" గొణుక్కుని...

"మీ మాటలు ప్రవాహంలా సాగిపోతోంటే మధ్యలో రావడమెందుకని, వింటున్నాను... అలా అనర్గళంగా మాట్లడగలగటమూ ఓ కళ సుమండీ! అది అందరికీ రాదు. మీరు సినిమాటోగ్రఫీతో పాటుగా, మనవాళ్ళకి డైలాగులు నేర్పించే బాధ్యతనూ ఎందుకు తీసుకోకూడదూ?" అప్పటికప్పుడు బుర్రలో మెదిలిన తలంపును వెంటనే అమలులోపెట్టే ప్రయత్నం చేసాడు, తనకి కాస్త ఒత్తిడి తగ్గుతుందని.

"నాలో ఈ నైపుణ్యమూ ఉందన్నమాట... మీరంతలా అడిగితే కాదనగలనా?" సన్నని నవ్వుతో బదులిచ్చాడు ఏకనాథం.

'పడ్డాడు బుట్టలో! కాంతాన్ని ఏమార్చడంలో పండిపోవడంతో వీళ్ళను కూడా బాగానే డీల్ చెయ్యగలుగుతున్నా' ఒక చేతిలో చరవాణి ఉండటంతో మరో చేతిని పైజామా జేబులో పెట్టుకొని ఆకాశంలోకి చూస్తూ నవ్వుకుని...

"అన్నట్టు చెప్పడం మర్చిపోయాను..." అంటూ బైరావి అండ్ కో సంగతి సంతోషంగా చెప్తూ ఎదురుగా వస్తోన్న వ్యక్తిని చూసుకోకుండా గుద్దేసాడు శేషాచలం.

"ఎవడవురా నువ్వు? కళ్ళు కనిపించడం

లేదా?" గుద్దినదే కాక గయ్యిమని, ముందున్న మనిషిని చూడగా... బాహుబలి, భల్లాలదేవుడిలాంటి విగ్రహంతో దర్శనమిచ్చాడు వాచ్‌మేన్ కొడుకు.

"నువ్వా రమేషూ? బాగున్నావా?..." అరిచినందుకు వాడెలా స్పంది స్తాడోననే బెదురుతో వచ్చిన వెర్రి నవ్వుతో పలకరించాడు.

"నాను బాగానే ఉన్నాన్లేగనీ... మీరు సేసినదే బాగోనేదు!" పళ్ళు నూరుతూ చెప్పాడు.

అతను దేని గురించి అంటున్నాడో శేషాచలానికి అర్థమైనా...

"నేనేం చేసానోయ్?" అడిగాడు బింకంగా.

"మీకెప్పుడు అగుపించినా, హీరోనాగా ఉంటావురా రమేశూ... నాను సినమా గనక తీత్తే నిన్నే హీరోగా యెట్టుకుంటాననిసి అన్నారు కదేటి? యిప్పుడేమొంచి ఆ సిన్న గుంటడిని యెట్టుకోయారుణ" నేరుగా విషయానికొచ్చేసాడు.

గుండె గొంతులోకొచ్చింది దర్శకేంద్రుడికి. రమేష్‌కి కాలనీ రెబలని పేరుంది మరి! అందుకే గుద్దింది అతడినేనని గ్రహించుకున్నప్పటి నుండి ఆ జంకు శేషాచలంలో.

'వెర్రి కాకపోతే, వీడికంటే రెండేళ్లు చిన్నవాడైన మహేష్ చిన్న పిల్లాడట. ఇప్పుడు వీడిని జాగ్రతగా మ్యానేజ్ చెయ్యకపోతే నా రూపు రేఖలు మారిపోతాయి' అనుకొంటూ గుటకలు మింగి...

"అది కాదయ్యా! ఈ కథలో హీరో పాత్ర నీకు సూటవ్వదు. అందులోనూ నీది శ్రీకాకుళం యాస, ఇప్పుడు మనకున్న బడ్జెట్లో డబ్బింగ్ చెప్పించడమంటే అయ్యే పని కాదు. పైగా మహేష్‌కి నటనలో కాస్త అనుభవముందని ఈసారికి అతన్ని తీసుకున్నాను." సర్దిచెప్పడానికి చూసాడు.

"చాలూ... ఇంక చాలు. వాడు కాకపోతే వీడు, వీడు కాకపోతే మరొకడు అంటూ ఎవరైనా పాత్రల కోసం ఎగబగితే..." అంటూ అగ్ని గోళాల్లా మండే కళ్ళతో చూపుడు వేలిని చూపించి...


"డ్యాన్స్‌లతో వచ్చినా డైలాగ్‌లతో వచ్చినా, పెర్ఫార్మెన్స్‌తో వచ్చినా పాపులారిటీతో వచ్చినా, పూటకొకటి చొప్పున నా రీల్స్ ఇన్‌స్టాలో పోస్ట్ అవుతాయ్... ఇంటర్నెట్ మొత్తం నా వీడియోసే వైరలవుతూ ట్రెండింగ్లో ఉంటాయ్!" అని ప్రభాస్‌లా మెడలో నరాలు పొంగించి చెప్పాడు.

దెబ్బకి నిశ్చేష్టుడయ్యాడు శేషాచలం.

రమేష్ చూడటానికి బాగానే ఉన్నా అంత బాగా నటించగలడని అస్సలు ఊహించలేదు, అందుకే అతన్ని పక్కనపెట్టి మహేష్‌ని ఎన్ను కున్నాడు.

"ఉలుకు పలుకు నేదేటండీ?... తూర్పోడిననిసి తక్కువ అంచనా ఏసీకండి. రమేషంటే రాజాం రాజాసాబ్! 'బిల్లా'లో ప్రభాస్‌లా మా యాసైనా, ఏ యాసైనా, ఇంగ్లీష్ భాషైనా బ్రహ్మాండంగా మాట్లాడ గలను." చొక్కా ఎగరేసి కన్ఫిడెంట్‌గా చెప్పాడు.

అతని భుజం తట్టి... "అదరగొట్టావయ్యా!... సినిమాకి నీలాంటి సహజ నటులు అవసరం. ఒక పని చేద్దాం... హీరోయిన్ అన్నయ్య పాత్ర నువ్వు చేద్దువు... సరేనా!?" అప్పటికప్పుడు పాత్రను సృష్టించేసాడు శేషాచలం.



నిజానికి రమేష్‌కి కావలసింది ఏదోకలా మహేష్ నటించే సినిమాలో తానూ భాగమవ్వడమే! మహేష్‌కి చదువు పెద్దగా అబ్బలేదు కానీ, క్రికెట్ బాగా ఆడ తాడు.

అతడి ప్రత్యర్థి జట్టు కెప్టెన్ రమేష్. ఇద్దరికీ నిముషం పడదనే విషయం శేషాచలానికి తెలియదు పాపం.

శేషాచలం మహేష్‌కి హీరోగా అవకాశ మిచ్చాడని తెలియడంతో, మిగతా తారాగణం వివరాలు తెలుసుకోకుండా వెంటనే ఆయన్ని వెతుక్కుంటూ వచ్చేసాడు రమేష్.

శేషాచలమిచ్చిన ఈ అవకాశాన్ని వదులు కోలేక వెంటనే 'ఊ' అనేసి...

"ఇంతకీ సినిమాలో నా చెల్లెలు ఎవరేటి?" ఆసక్తిగా అడిగాడు.


"ఫోర్ నాట్ ఎయిట్ ప్రతిభ!"

శేషాచలం చెప్పిన సమాధానానికి గుండె కలుక్కుమంది రమేష్‌కి! ఆమె అతని క్రష్ కావడంవల్ల.

'ఇది యాక్టింగేనేస్... నటనలో తల్లైతే ఏటి, చెల్లైతే ఏటి? ఈ సినిమాలో చెల్లి... తరువాతి సినిమాలో చెలి అవ్వద్ది! ఐనా హీరోయిన్ అన్న య్యంటే, హీరోని బాగా ఆడుకోవచ్చును. మహేశుగాడ్ని ఏడిపించడానికి ఇదే మంచి ఛాన్సు!' దీర్ఘాలోచనలో మునిగిపోయాడు.

"చెప్పు! ప్రతిభకు అన్నయ్యగా చేస్తావుగా?" నిర్ధారించుకోవడానికి అడిగాడు శేషాచలం.

అంతలో...




"ఏందివయా! గీడ నా బిడ్డ పేరు యినపడ తాంది... ఏంది కత?" భీకరంగా వినపడిన స్వరానికి ఉలిక్కిపడి చూసారిద్దరూ.

నడుము మీద చేతులు పెట్టుకుని వాళ్ళనే సీరియస్‌గా చూస్తూ తెలంగాణ శకుంతలలా నిలబడి ఉందక్కడ ప్రతిభా రాణి తల్లి పోచమ్మ.

'అమ్మో! 'పెద్దపులి' అక్కడే ఉన్నట్టుంది!... అయిపోయింది... సర్వనాశనమైపోయింది. ఎవరికైతే తెలియకూడదని ప్రతిభ భయ పడిందో స్వయంగా ఆమే వినేసింది.

సినిమా సంగతి తర్వాత, ఇప్పుడు శేషా చలం ఆవిడ నుండి ఎలా... తప్పించు కుంటాడు?' శేషాచలం ఫోన్ కట్ చెయ్యక పోవడంతో అప్పటిదాకా లైన్లోనే ఉన్న ఏక నాథానికి ఏడుపొక్కటే తక్కువ.


## పద్నాల్గవ సీన్–
## చిత్తూరు సుజాత

'ఆస్కార్ అవార్డుని తిరస్కరించి సంచలనం సృష్టించిన తెలుగు ఓటిటి ప్రొడ్యూసర్ శేషా చలం.'

పేపర్లో హెడ్‌లైన్ చూడగానే ఒళ్ళు మండి పోయింది శేషాచలానికి. తను ఎప్పుడు వద్ద న్నాడు? ఎందుకిలా వేశారు? సినిమా హిట్ట యిన ఆనందంలో తల మునకలు అవు తుంటే... అందరి ప్రశంసలకి ఉబ్బితబ్బిబ్బవు తుంటే ఈ ఆనందాన్ని కొంతసేపు కూడా అనుభవించక ముందే ఈ విఘాతం ఏమిటి? తను ఎప్పుడో విని ఉన్నాడు... సినిమా పరి శ్రమను రకరకాల కుటుంబాలు ఏలుతూ... ఒకరిపై ఒకరు నొసలు చిట్లిస్తూ, పెదవులపై కిలకిల నవ్వులను పూయిస్తూ... తెలివిగా దుమ్మెత్తి పోసుకుంటూ ఉన్నారని. ఇప్పుడు ఒక్క ఓటిటి సినిమాతోనే తనపైక్కూడా వచ్చేసారా? ఏమైనా నేను తగ్గేదేలే...

ఇదంతా ఓ కుళ్ళు, కుతంత్రం, కుట్ర సామాన్యుడైన అరవై ఏళ్ల శేషాచలాన్ని సినీ పరిశ్రమలకు రానివ్వరా? తగ్గేదేలే! ఈ కుట్రను తిప్పి కొట్టాల్సిందే... అనుకొని చదవడం ప్రారంభించాడు.

ఓ నిర్మాతగా, దర్శకుడుగా, పాటల రచ యితగా, నటుడిగా, నటీనటుల మధ్య సంఘీ భావంతో పది రోజుల్లోనే సినిమా షూటింగ్ పూర్తి చేసి, అత్యంత తక్కువ బడ్జెట్ తో అనగా




లక్ష రూపాయలు కూడా మించకుండా... ఓటిటిలో సినిమా తీసి ఘన విజయం సాధిం చడమే కాక రచనకు, పాటలకు, నటనకు, ఫోటోగ్రఫీకి ఆస్కార్ సాధించిన సందర్భంలో దర్శకునిగా ఆస్కార్ అవార్డును తిరస్కరించి మరో సంచలనాన్ని సృష్టించిన శేషాచలం.

ఇందులో నటించి ఆస్కార్ అవార్డు అందు కున్న చాముండేశ్వరి గయ్యాళితనంలో సూర్య కాంతాన్ని మించిందన్న విషయం తెలిసిందే... ఆవిడ మాట్లాడుతూ ఈ సినిమాకి నాతో సమానంగా... మా నిర్మాత దర్శకుడికి కూడా ఆస్కార్ అవార్డే ఇవ్వడం నాకు నచ్చలేదు... అందుకని ఆయన తరపున నేను నిర్ణయం తీసుకుని మా కాలనీ వాళ్ళమే ఆయనను ఘనంగా సత్కరిస్తామని దానివలన ఆస్కార్ అవార్డు తీసుకున్న వాళ్లతో ఘనంగా సత్కరించ బడిన శేషాచలం అంటే...మాంఛి గౌరవం ఉంటుందని...”

“హమ్మో హమ్మో! నీ తెలివి దొంగల్తోలా! నా తరపున నిర్ణయం తీసుకోవడానికి నువ్వు ఎవరు మహాతల్లీ?” గట్టిగా ఏడుపు గొంతుతో అరుస్తూ మంచం మీద నుండి పక్కకు దొర్లి పడబోతున్న భర్తని ఘాట్టిగా పట్టేసుకుని...

“ఏమైందండీ? అంతగావు కేక పెట్టారు? అని అడిగింది కాంతం చెమటలతో తడిచి పోతున్న భర్తని చూస్తూ.

“హమ్మో!... హమ్మో! ఎంత అన్యాయం చేసిందీ ఆ చాముండేశ్వరి!” గుండెలు బాదు




కుంటూ అన్నాడు శేషాచలం.

“ఏమైందండీ?... కలలోకి ఆవిడగారు ఎందుకు సచ్చింది? ఈ వయసులో పాడు కలలు ఎందుకు? ఉండండి మీ పాడుకలలు గురించి అబ్బాయితో చెప్తాను!” భర్తను విసిరి నట్లు దూరంగా నెట్టుతూ అన్నది కాంతం.

“నీ మొహం మండ! ఈ వయసులో నాకు అలాంటి ఆలోచనలు ఏమిటే?” అంటూ చుట్టూ చూసి... “కలా! మన సినిమా ఇంకా రిలీజ్ కాలేదూ...”

“అన్ని సక్రమంగా సాగుతున్నాయి అనేసి లుల్లాయి పాటలు పాడుతూ పడుకున్నారు కదా! ఆ మహాతల్లితో డ్యూయెట్ వేసుకున్నారా ఏమిటి? రుస రుసలాడుతూ అడిగింది.

“నోరుముయ్! నువ్వు నీ పిచ్చి అను మానాలు!” అని కసురుతూ టైం చూసు కున్నాడు.

“అమ్మో! అందరితో కలిసి నాలుగు గంట లకి కాలనీలో మీటింగ్ పెట్టాలనుకున్నాను.” హడావుడిగా లేచి బయటకు నడుస్తూ పొద్దున జరిగిన సంఘటన గుర్తుకు తెచ్చుకున్నాడు.

✦✦✦

“ఎవురీడ నా కూతురు పేరు యాది జేస్తుంది?” అని పోచమ్మ ఎంట్రీ ఇవ్వగానే శేషాచలం భయంతో వణికిపోయాడు ఆ భయంలో కూడా మంచి ఆలోచన వచ్చి...

“ఏం ప్రతిభ! ఏం ప్రతిభ! ఆహా ప్రతిభ! ఓహోహో ప్రతిభ!” అన్నాడు కళ్ళల్లో మెరుపులు కురిపిస్తూ.


“ఏం దిమాక్ గిట్ల ఖరాబైందా?... అట్ల మాటాడుతున్నవ్? దబాయించింది పోచమ్మ.

“అబ్బే ప్రతిభా అంటే స్కిల్ అండి. రమేష్ ప్రతిభ అతనిలోని గొప్ప నటుడు ఏం ప్రతిభ ఏం ప్రతిభ! అతని ప్రతిభ అద్భుతం” అన్నాడు.

“సికిల్లా? గంటె ఏందీ?”

“అంటే... అంటే... యాక్టింగ్ అన్నమాట. నేను తీస్తున్న సినిమాలో రమేష్ యాక్టింగ్‌ను పొగుడుతున్నానన్నమాట.”

“గా ప్రతిభనా...! నా బిడ్డ పేరు ఏమో అనుకున్నా!...” **(సశేషం)**



# Reverse Gear
# వెనక్కి వెళ్ళే కథలు

గంగాధర్ వడ్లమన్నాటి- 9908445969


## నెగిటివ్ లో పాజిటివ్...

**"ఏవండీ కనబడుట లేదు!" అంది లలిత, పేపరు పక్కన పడేసి, కంగారుగా చేతులు పిసికేసుకుంటూ...**

**"పేపర్లో ప్రకటన చదివి అంత కంగారెందుకూ... రివార్డు ఎంతా?" అడిగాడు మధు తాపీగా.**

**"పేపరు ఊరికే చేత్తో పట్టుకున్నాను.కనబడ్డం లేదని చెప్పింది అన్నయ్య గురించి."**

**"మీ అన్నయ్య అసలే కొంచెం మందుగాడు, రాత్రి బీర్లు ఎక్కువ తాగి బాత్రూంలో పడిపోయి ఉంటాడు చూడు." అంటుండగానే, లలిత అన్నయ్య గదిలోంచి బయటికి వచ్చి మధు వంక సీరియస్‌గా చూస్తూ నిలబడ్డాడు.**



లలిత తల కొట్టుకుని–"కనబడ్డం లేనిది, మా అన్నయ్య కాదు, మీ అన్నయ్య!" అనగానే–

"అలాగా?!" అని ఓ క్షణంలో తేరుకుని...

"ఏవిటీ మా అన్నయ్య కనబడ్డం లేదా?" అడిగాడు యమ కంగారుగా.

"ఉండు ఫోన్ చేస్తాను!" అని పక్కన ఉన్న ఫోన్ అందుకుని, అన్నయ్యకి డయల్ చేసి...

"ఇంట్లో లేకుండా... ఎక్కడకి పోయి చచ్చావ్‌రా దరిద్రుడా! జ్ఞానం ఉందా?... మనిషివేనా?"అని ఇంకేదో అనేంతలో లలిత ఫోన్ లాక్కుని... "ఏంటండీ మీరు అలా తిడతారు, బాధపడ్డూ?" అంది.

"మాకలవాటే, వాడేం అనుకోడు.ఫ్రెండ్లీగా ఉంటాం!" అన్నాడు.

"మీరు తిడుతోంది మీ అన్నయ్యను కాదు, మా అన్నయ్యని. ఇది నా ఫోన్!" అంది లలిత

మధు బిక్కుబిక్కుమంటూ మరోసారి లలిత అన్న వైపు చూసాడు.

ఈ సారి పళ్ళు కొరుకుతూ రెట్టింపు కోపంగా చూస్తున్నాడు.

ఇంతలో లలితే మళ్ళీ మాట్లాడుతూ– "మీ అన్నయ్య ఒక్కడే కాదండీ... వదిన,వాళ్ళ పాప కూడా కనబడ్డం లేదు... ఇల్లంతా జల్లించి వెతికి, ఒళ్ళు హూనం చేసుకున్నాను. కానీ వారెక్కడికి గల్లంతయ్యారో మాత్రం తెలీడం లేదు." అంది బిత్తర చూపులు చూస్తూ.

"సరే ఉండు!" అని ఫోన్ తీసి చేసి...

"అన్నయ్యా ఎక్కడున్నావ్? అవతల దత్తత కార్యక్రమానికి ముహూర్తం దగ్గరకి వచ్చేస్తోంది. త్వరగా రా... పోనీ నువ్వు రావడం ఆలస్యం అయితే, వదిననీ పాపనీ పంపు. ఇవతల పంతులుగారు మమ్మల్ని బంతాడేస్తున్నారు!" అన్నాడు.

"తమ్ముడూ! ఏమనుకోవద్దు. నేను పాపతో సహా వెనక్కి వెళ్ళిపోతున్నాను. ఇపుడు మా ఊరి బస్‌లో ఉన్నాను... నీకు ఎలా చెప్పాలో తెలియలేదు. అందుకే ఇలా చెప్పా పెట్టకుండా వచ్చేసాను."

"చంపేవు!... అయినా మీ పాపని మాకు దత్తత ఇస్తానన్నావు కదాని... నీ అప్పులు తీర్చేందుకు సాయం చేద్దామని, కొంత భూమి ఇస్తానని పెద్దల మధ్యలో ఒప్పందం చేసుకున్నాం కదా! అలాంటిది నువ్విప్పుడిలా అడ్డం తిరిగి నన్ను నిలువునా ముంచేస్తావా చెప్పు... పోనీ కావాలంటే మరికొంత భూమి తీసుకో! పాపను మాత్రం వెనక్కి తీసుకురా నాయనా. అసలే మా ఆవిడ మీ పాపతో బోలెడు ఫోటోలు దిగి తెగ సంబర పడిపోయింది... ఇప్పుడు కాదంటే గుండె పట్టుకు పడిపోతుంది."

"సారీరా తమ్ముడు! ఏదో బలహీన క్షణంలో సరే అనేసాను కానీ అప్పటి నుండి మనసు పీకేస్తోంది.మరోవైపు మీ వదిన ఏకేస్తోంది... పైగా ఇవాళ పాపని దత్తతకి ఇచ్చేస్తే, కూల్ డ్రింక్ తాగుతానని కూడా బెదిరించింది."

"నువ్ మరీనూ! కూల్ డ్రింక్ తాగితే భయం ఎందుకన్నయ్యా? నువ్వు మరీ చిత్రంగా మాట్లాడతావ్!" అన్నాడు

"అందులో రాత్రి పురుగుల మందు కలిపి

ఉంచిందిలే. పైగా నాక్కూడా తాగిస్తానంది. అందుకనే ఈ నిర్ణయం" చెప్పాడు

"తప్పు నీది కాదురా దొంగన్నయ్య, అప్పటికీ మా ఆవిడ అంటూనే ఉంది. ఎక్కడైనా అనాథ శరణాలయం నుండి ఓ పాపని ఇంటికి తెచ్చుకుని పెంచుకుందాం అని. కానీ అప్పుడే నువ్వు సరిగ్గా మా ఇంటికి వచ్చి అప్పడిగావ్. పిల్లని కూడా పోషించలేనని చెప్పావ్. దాంతో నేను, అప్పిస్తాన, నీ బాధలు తప్పిస్తాను అన్నాను... తర్వాత నువ్వు ఉన్నచోట ఉండకుండా, ఎక్కడికి వెళుతున్నట్లు అని అడిగి తగలబడ్డావ్... దత్తతకి అన్నాను. వెంటనే నువ్వు నా బిడ్డను తీసుకోరా! ఇలాంటి డబ్బున్న వారి ఇంట నా బిడ్డ పెరిగితే రాణిలా ఉంటుందీ, అది ఇదీ అని మాటలు చెప్పావు. సరే అని నీ కూతుర్ని దత్తు తీసుకుందాం అనే నిర్ణయానికి వచ్చి... అన్ని ఏర్పాట్లు చేసుకుంటే... ఇప్పుడు ఇలా వెనక్కి వెళ్ళిపోతున్నావ్! తూచ్ అని తప్పుకో డానికి ఇదేమైనా తొక్కుడుబిళ్ళాటనుకున్నావా?" అడిగాడు ఏడుపు స్వరంతో.

"అదికాదు తమ్ముడు!..." అని ఇంకేదో చెప్పేంతలో, అతని భార్య ఫోన్ లాక్కుని-

"సారీ మరిదిగారు, ఆయన చేసినది తప్పే, కానీ మీకు మాట ఇచ్చిన తర్వాత... పాపని చూడ కుండా ఉండలేనని రాత్రి అంతా పాలు తాగే పిల్లాడిలా తల్లడిల్లిపోయారు." అని ఫోన్ పెట్టేసింది.

వెనక్కి తిరిగి చూసాడు మధు.

వాళ్ళ ఆవిడ,కళ్ళు ఎర్రగా చేసి, గుర్రుగా చూస్తోంది.

గుటకలు మింగుతూ, కాస్త భయంగా-

"లలితా!వాడు ఇలా చేస్తాడని నేను ముందు ఊహించలేదు... ఊహిస్తే ఇక్కడి వరకూ వచ్చేదా?" వణుకుడు స్వరంతో చెప్పి, వెనక్కి, వెనక్కి జరిగి గోడకి జారబడ్డాడు.

"భయపడి చావకండి! నేను మిమ్మల్ని ఏం అనదలుచుకోలేదు.నెగిటివ్‌లో పాజిటివ్ అంటే ఇదే. ఏది జరిగినా మన మంచికే. ఇది కూడా మన మంచికే జరిగింది." చెప్పిందామె కాస్త నిట్టూరుస్తూ


ఆవదం తాగిన మొహంతో, పాపని దత్తతకి ఇస్తానని, ఆఖరి క్షణంలో తన నిర్ణయం వెనక్కి తీసుకుని మనల్ని ఫూల్స్ చేసాడు. ఇందులో మనకి జరిగిన మంచేవుంది నా బొంద!"

"అక్కడే మీరు చెత్తకుప్పలో కాలేసారు. మీ అన్నయ్య కొద్ది రోజుల తర్వాత తన నిర్ణయం వెనక్కి తీసుకుని వెనక్కి వెళ్ళిపోయాడు. అదే దత్తత అయిపోయి... కొన్ని నెలలు గడిచాక ఇలా వెనక్కి వెళ్ళిపోయింటే, మన మనసులు అప్పడాల్లా విరిగిపోయేవి. పాప మీద పెట్టుకున్న ఆశలు ఐస్‌క్రీంలా కరిగిపోయేవి... ఏమంటారు?" అడిగింది.

"అవును! నువ్వంటుంటే నాకు అదే అన్పిస్తోంది. మరి ఇప్పుడు ఈ దత్తత కార్యక్రమం ఉత్తుత్తిగా జరపడమేనా?" అడిగాడు.

"ప్రేమ పంచితే, ఏ బిడ్డయినా మన బిడ్డే. పదండి, అనాథ శరణాలయానికి వెళదాం!" అంది లలిత మొబైల్లో క్యాబ్ బుక్ చేస్తూ.

మొత్తానికి బత్తాయికాయిలా వీళ్ళిద్దరి మధ్యా నలిగిపోయి... చచ్చి బతికాన్రా దేవుడా అని మనసులో అనుకుని, లలితని వెంబడించాడు మధు.





## కొత్త పుస్తకాలు

**త**మ కార్టూన్స్ పుస్తక రూపంలో చూడాలనే ఆశ అందరికి వుంటుంది. ఆ ఆశను నిజం చేస్తున్న **ఆర్కే ఫౌండేషన్** వారికి అభినందనలు. ప్రముఖ కార్టూనిస్టు శ్రీరామకృష్ణగారి అమ్మాయి సునీత ఈ ఫౌండేషన్ తరపున ప్రతి యేడాది బాపుగారి పుట్టినరోజు సందర్భంగా ఒక కార్టూన్ పుస్తకాన్ని విడుదల చేస్తున్నారు. ఈ సంవత్సరం బొమ్మన్‌గారి కార్టూన్లతో విడుదలైంది ఈ **'బొమ్మన్ కార్టూన్లు'** పుస్తకం. ప్రతి కార్టూన్నీ శ్రద్ధగా, ఓర్పుగా శిల్పంలా చెక్కినట్లు తీర్చి దిద్దారు బొమ్మన్‌గారు.

వెల 200 రూపాయలు మాత్రమే!

**-ఏవీఎమ్,కార్టూనిస్టు**




**ఈ పుస్తకం కావలసినవారు సంప్రదించండి- బొమ్మన్-8919458468**

# మూడో గది

దంతులూరి వర్మ, 9492816754

**కాలింగ్ బెల్ విని దినపత్రిక చదువుతున్న రాజారామ్ తలుపు తియ్యడానికి వెళ్ళాడు.**

**ఎవరొచ్చారో అని వంటగదిలోనుండి హాల్‌లోకి వచ్చింది అతని భార్య శాంతమ్మ.**

**రాజారామ్ తలుపు తెరవగానే ఎదురుగా నుదుటున బొట్టుతో, సాంప్రదాయ దుస్తులతో, వేళ్ళకు ఉంగరాలు, చేతులకు బంగారు కడియాలు, మెడలో బంగారు తీగతో చుట్టిన రుద్రాక్షమాలతో మెరిసిపోతూ, చేతిలో లేప్టాప్‌తో మొహంనిండా నవ్వుపులుముకుని భారీ ఖాయంతో కనిపించాడు పేరిశాస్త్రి.**

“శాస్త్రి గారు.. మీరా? ... ఇంత ఉదయమే వచ్చారు?” ఆశ్చర్యంగా అడిగాడు రాజారామ్.

“రాక తప్పదు కదండీ!... ఎవరింట్లో పెళ్లికి ఎదిగిన పిల్లలున్నారో వారింట్లో టైంతో పని లేకుండా గోల్డెన్‌లెగ్‌తో ప్రత్యక్షమైపోతాడు ఈ పేరిశాస్త్రి. లోక కళ్యాణం కోసమే కదండీ నేను కళ్యాణ వేదిక నడుపుతున్నది.” అంటూ లోపలికి వచ్చాడు పేరిశాస్త్రి.


“రండి కూర్చోండి!” సోఫా చూపిస్తూ ఫ్యాన్ స్పీడ్ పెంచాడు రాజారామ్.

“బాగున్నారా శాస్త్రిగారూ!...” శాంతమ్మ పలకరించింది.

“ఆ బాగున్నానమ్మ!... మీకోవిషయం అర్జెంటుగా చెప్పాలని వచ్చాను... అదేమిటంటే రాబోయేది శూన్య మాసం. అది అయ్యేసరికి మూఢం ముంచుకొస్తున్నాది. అందుకని ఈ కొద్ది రోజుల్లోనే ఏదో సంబంధం ఖాయం చేసుకుంటే ఎండలు ముదరకుండా మాఘ, ఫాల్గుణ మాసాల్లో చల్లగా ఆ శుభకార్యం కానీయ్యొచ్చు.” గుక్కతిప్పుకోకుండా చెప్పాడు శాస్త్రి.

“ఇంతకీ మా అబ్బాయికి మేము తూగగలిగే సంబంధమే తెచ్చారా?...” ఆతృతగా అడిగాడు రాజారామ్.

“భేషయినది తీసుకొచ్చానండి. అమ్మాయి సాఫ్ట్వేర్. ఎప్పుడూ వర్క్ ఫ్రమ్‌హోమే... మీ అబ్బాయిదీ వర్క్ ఫ్రమ్ హోమే కదా?” లేప్టాప్ ఓపెన్ చేస్తూ చెప్పాడు శాస్త్రి.




శాంతమ్మ ఒక ప్లేట్‌తో బిస్కట్స్, టీ తీసుకొచ్చి టీపాయ్ మీద ఉంచింది. అవి చూసిన శాస్త్రి మొహం ఆనందంతో చేటంత అయింది.

“అమ్మాయి తల్లిదండ్రులు చాలా మర్యాదస్థులండి!” బిస్కట్స్ తింటూ అన్నాడు శాస్త్రి.

“వాళ్ళ అమ్మాయికి గొప్పింటి సంబంధం చూడాలని మీకు చాలా ఎక్కువ మర్యాదలు చేసుంటారు...” రాజారామ్.

“అబ్బే!... నేను చెప్పేది ఇటువంటి మర్యాదలు గురించి కాదండీ!” ప్లేట్ చూపిస్తూ అన్నాడు శాస్త్రి.

“మరి ఇంకేమిటో?” రాజారామ్.

“పెళ్ళికొడుక్కి ముసలి తల్లిదండ్రులు ఉన్నారా అని అడగాలంటే గతంలో... చీఫ్‌గా డస్ట్‌బిన్స్ ఉన్నాయా అని అడిగేవారండీ...” శాస్త్రి.

“మరి వారేమని అడిగారో?” రాజరామ్.

“రాహు కేతువులు ఉన్నారా... అని చాలా మర్యాదగా అడిగారాండీ!” నవ్వుతూ చెప్పాడు శాస్త్రి.

“ఎలా అడిగితే ఏంలెండి! మొత్తానికి వాళ్ళ అమ్మాయి కాపురానికి వచ్చేసరికి అబ్బాయి ముసలి తల్లిదండ్రులు ఉండకూడదు... అంతేగా!” నిష్ఠురంగా అన్నాడు రాజారామ్.

“మరీ అలా అని కాదనుకోండి... ఊరికే తెలుసుకుందామని అడిగారు!” శాస్త్రి.

“సర్లెండి... గతంలో అబ్బాయి తరపువారు కట్న కానుకలు అడిగేవారు. ఇప్పుడంతా తారుమారయింది. ఆడపిల్లవారి కోర్కెలు తీర్చగలిగితేనే అబ్బాయి పెళ్ళి జరుగుతున్నాది. ఇంతకీ వారి కోరికలేమిటో?” రాజారామ్.

“మీకు భూమి ఉంటే... పెళ్ళికి ముందే అమ్మాయి పేరున ఎన్ని ఎకరాలు వ్రాస్తారు అని అడిగారండీ!” శాస్త్రి.

“ఈ మహాపట్నంలో... ఎకరాలు ఎక్కడ నుండి తెచ్చేది? కడుపుకట్టుకుని అబ్బాయిని చదివిస్తూ, నెలవారీ వాయిదాలు కడుతూ ఉద్యోగ విరమణ నాటికి ఈ ఫ్లాట్ స్వంతం చేసుకున్నాను. బిల్డర్ నా మీద దయతో నా పేరుమీద ఒక నలబై గజాలు వ్రాసినట్టున్నాడు.” రాజారామ్.

“అదే చెప్పానండి.. ఎకరాలు ఏమీ లేవు.

మీ పేరున త్రీ బెడ్ రూమ్స్ ఫ్లాట్ ఉంది అని." శాస్త్రి.

"ఇంకేం అడిగారు శాస్త్రి గారూ?" ఆతృతగా అడిగింది శాంతమ్మ.

"కోడలికి పుస్తెలు, నల్లపూసలు, మెడలోకి హారాలు, చేతికి దండవంకీ, నడుముకు మువ్వల మొలతాడు లాంటివి ఎలాగూ పెడతారుగానీ... పెళ్ళికి ముందు అమ్మాయి పేరున ఏమి వ్రాస్తా రని అడిగారండీ" శాస్త్రి.

"పదవీ విరమణ చేసిన చిరుద్యోగిని... ఈ కరువు రోజుల్లో పెళ్ళికి బట్టలు, బంగారానికే చాలా డబ్బులు కావాలి. మళ్ళీ ఎక్కడ అప్పు చెయ్యాలో? అయినా పిల్ల పేరున వ్రాయడానికి నా దగ్గర ఏముంది శాస్త్రి గారూ?" నీరసంగా అన్నాడు రాజారామ్.




"ఈ ఫ్లాట్ ఉంది కదండీ!" పల్లికిలిస్తూ అన్నాడు శాస్త్రి.

"ఇదెక్కడి అన్యాయం శాస్త్రి గారు!... ఆయన కష్టార్జితం ఆ పిల్లకు వ్రాసేస్తే మేము ఏమయిపోతాం?" కొంచెం కోపంగా అంది శాంతమ్మ.

"నువ్వాగు శాంతా!... ముందు మన అబ్బాయి పెళ్ళి జరగడం ముఖ్యం. ఈ ఫ్లాట్ ఎవరిపేరున ఉంటే ఏమిటి?... మనకా ఒక్కడే కొడుకు. వాడి పెళ్లయిపోతే మనం ఒక మూల కూర్చొని కృష్ణ, రామా అంటూ కాలక్షేపం చేద్దాం!" శాంతంగా అన్నాడు రాజారామ్.

"మీరిక్కడే పప్పులో కాలు వేశారు. ఆ అమ్మాయిదీ, మీ అబ్బాయిదీ అంటే ఇద్దరిదీ వర్క్ ఫ్రమ్ హోమ్ కదండీ... అందుకని ఇద్దరూ చెరో గదిలో పనిచేసుకుంటూ ఉండాలట!" శాస్త్రి.

"సరే అదీ మంచిదే... ఏ డిస్టర్బన్స్ లేకుండా ఇద్దరూ చెరో గదిలో ప్రశాంతంగా పనిచేసుకుంటారు. ఆ మూడో గదిలో మా ముసలాళ్ళం ఇద్దరం ఉంటాము." రాజరామ్.


"అదికాదు... రాజారామ్‌గారు! ఆ మూడోగదిని అలాగే ఉంచాలట!" ముసిముసి నవ్వు నవ్వుతూ చెప్పాడు శాస్త్రి.

"అలా ఎందుకటా?" దంపతులు ఇద్దరూ ఒక్కసారే అడిగారు.

"ఎందుకంటే... ఎందుకంటే... ఆ ఇద్దరికీ మూడ్ వస్తే ముచ్చట్లు ఆడుకోడానికట!" మెలికలు తిరిగిపోతూ చెప్పాడు శాస్త్రి.

శాస్త్రి మాటలకు రాజారామ్, శాంతమ్మ దంపతులు నిర్ఘాంత పోయారు.

అమ్మాయి షరతులకు ఒప్పుకుంటే మనకు ఇక ఓల్డ్ ఏజ్ హోమే గతి అనుకున్నారు వారిద్దరూ.






# నెల నెలా నవ్వుల వెన్నెల

**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక అంశం మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- సైబర్ మోసాలు


నిర్వహణ: **లాల్**


























వామ్మో.. మీకు ఇవాళ టీ-టిఫినూ తెప్పించలేను సార్.నేను నిద్ర పోయాక, నా ఫింగర్ ప్రింటు తీస్కుని నా జీతం మొత్తం మాయావిడ తన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేసుకున్నట్లుంది.?!
గుమాస్తా


కచ్చితమైన OTPలు చిలకతో
ఖచ్చితంగా చెప్పబడును
సైబర్ నేరగాళ్ళ


ప్రపోజ్ చేసిన పదిరోజులలో
పది లక్షల నా బ్యాంక్ ఖాతా ఖాళీ
చేశ్శావ్. నీకన్నా సైబర్ నేరగాళ్ళు
నయం.... ఇక నీకు నాకు బ్రేకప్.
Omkar.


ఫ్రీగా సినిమా చూడ్డానికై సెక్యూరిటీ ప్రొటెక్షన్ ఆఫ్ చేశాడు! వీడి ఐపి
అడ్రస్ తో సిస్టం డేటా మొత్తం హ్యాక్ చేసేసా! ఇక నువ్వు వీడియోకాల్
చేసి బెదిరించు
FAKE


ఏమండీ బజార్లోవున్నా. యాక్సిడెంట్ అయింది. వెయ్యి నా సెల్ కి
అర్జంటుగా పంపండి అని వీడియో కాల్ లో మాటాడుతున్న
ఈవిడ ఫేకా,, _ నువ్వు ఫేకా? నాకేం అర్థం కావట్లేదు!!


తాత
కొడుకు
మనవడు
బందిపోటు
గజదొంగ
సైబర్ దొంగ
శ్రీకుమార్.


దేవుడా! మా తాతగారు పెన్షనుకై
బ్యాంకుకెళ్లారు. సైబర్ నేరగాల్ల
కన్నుపడకుండా చూస్తుండిపోమ్మా.
మా ఇంటిల్లిపాదికి అదే ఆధారం.


ఒరే ఎంతకాలం రా ఈ దొంగతనాలు!
నాలా రిచ్చ్ అవాలనుకుంటే సైబర్
నేరగాడిగా మారిపో...!
రాగతి రమ

# పదానందం-28

కూర్పు: **పోపూరి విశ్వనాథ్, 9133197111**



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | ■ | 2 | ■ | 3 | | 4 |
| | ■ | 5 | | | ■ | ■ | |
| 6 | 7 | ■ | | ■ | 8 | 9 | |
| ■ | 10 | 11 | | ■ | ■ | | ■ |
| 12 | ■ | | ■ | 13 | | | ■ |
| | ■ | 14 | | | ■ | ■ | 15 |
| 16 | 17 | | ■ | 18 | | 19 | |
| ■ | | ■ | 20 | | ■ | | ■ |

**సమాధానం వచ్చే సంచికలో!**

**ఆధారాలు:**

**అడ్డం:**

1. నిలువు కాదు (2)
3. పాటకు తప్పనిసరిగా ఉండేది (3)
5. వికటం, అసహ్యం (3)
6. ప్రస్తుతం చేతిలో ఇది లేని మనిషి కనపడడు (2)
8. పుట్టిన పిల్లలు (3)
10. సంక్రాంతికి ఇళ్ళ ముందు వేసేవి (3)
13. .......పోవడమంటే ఆశ్చర్యపోవడం (3)
14. ఇష్టం, వినోదం (3)
16. మూత తిరగబడింది (3)
18. ప్రవర్తన (4)
20. అటునుంచి గోడకు కొట్టేది... (2)

**నిలువు**


1. సంక్రాంతికి తెలుగువారుచేసే ముఖ్యమైన పిండి వంట (3)
2. ఈ పండుగ సమయంలోనే అడ్డం10 లో పెట్టేవి (3)
4. ఎగిరే వాహనం (3)
7. దీనిని దీనితోనే 'పైకి' తీయాలంటారు (2)
9. ఒక చర్మరోగం, పువ్వు... (3)
11. పరమాన్నానికి వాడే బియ్యం చెదరి పోయింది (4)
12. చర్నాకోల (3)
13. .......ప్రధానము అని సామెత (4)
15. దీనిలో పడడం అంటే ఒక నిర్దిష్టమైన మంచిదారిలోకి రావడం (2)
17. గుట్టు .......చేయడమంటే రహస్యాన్ని బహిరంగపరచడం (2)
19. చదివినది మరలా చదవడం (2)

**గత సంచిక సమాధానం**


| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 పె | డ్డ | స | 2 రం | ■ | 3 తృ | న | 4 మే |
| త్రి | ■ | ■ | 5 వ | డు | రు | ■ | న |
| 6 నం | 7 మా | వ | అ | ■ | 8 చి | లు | క |
| ■ | యు | ■ | 9 స | 10 జా | వు | ■ | ■ |
| ■ | 11 శో | త | ■ | గ | ■ | 12 అ | ష్ట |
| 13 ఆ | గం | ■ | 14 ని | రూ | ప | ణ | ■ |
| ము | ■ | 15 క్షాం | ■ | క | ■ | 16 కు | తి |
| 17 దం | డు | గ | ■ | 18 త | డ | వ | ■ |




Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




డా॥ కె.వి.రమణాచారి గారు
టి.టి.డి. ఈవో గా పని చేసిన
కాలంలో ఆయనకు ఎదురయిన
పరీక్షలు... విజయాలు...
అన్నీ అద్భుతాలే!
ఆ అద్భుతాల సమాహారం




ప్రతులకు సంప్రదించండి-
సాహితీ ప్రచురణలు, 33-22-2, చంద్ర బిల్డింగ్స్,
సి.ఆర్. రోడ్డు, చుట్టగుంట, విజయవాడ-520 004
ఫోన్: 0866 2436643

వెల: 150 రూపాయలు




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001. fone: 9676444548